JESUS REDEEMS MINISTRIES

# యవ్వనస్తుల ప్రపంచం

జూన్ 2024




దేవునికి లోబడి ఆయన యొక్క
సంపూర్ణ చిత్తమును ఆయన చూపే పరుగెత్తు...

# దిక్కును తీర్మాణించు

# ప్రధానద్వారము

**నాకు ప్రియమైన యవ్వనస్థుల్లారా!**

యేసు క్రీస్తు మధురమైన నామములో నా యొక్క ప్రియమైన శుభములు!

యవ్వనస్థులైన మీరు బలవంతులుగా ఉన్నారు అని లేఖనము చెప్పుచున్నది. దేవుడు మీ కొరకు అందమైన ప్రణాళికను కలిగియున్నారు. ఎవరైతే దేవుని యొక్క ప్రణాళికకు తమ్మును అప్పగించి లోబడుతారో, వారి జీవితములో ఒక ఉన్నతమును చూచుటకు సాధ్యపడుతుంది. ఎవరైతే దేవుడు తమకు ముందుకు చూపించు దిక్కునకు వెళ్లుటకు సంశయిస్తారో, వారి జీవితములో కలిగే వ్యర్థమైన ఆందోళనలను, వేదనలకు ఆపదలు ఎక్కువ.



అనేక సమయాలలో లోక జ్ఞానము దేవుని యొక్క ప్రణాళికను చేయుటకు ఆటంకముగా మారుచున్నది. ప్రవక్తయైన యోనాకు దేవుని యొక్క వాక్కు కలిగి, "నీవు నగరమైన నీనెవెకు వెళ్ళి దేవుని యొక్క వాక్యమును ప్రసంగించు" అని చెప్పారు. కాని యోనాకు ఆ ప్రణాళిక, దిక్కు నచ్చనందువలన. యోనా ఆ ప్రణాళికను అమలుచెయ్యలేదు. దేవుని వాక్యమునకు లోబడకుండా ఇంకొక దిక్కుకు వెళ్ళారు. చివరిలో పలు ఆపదలను లోబడనందువలన విపత్తులను ఎదుర్కొని కృంగిపోయాడు. తరువాత మరలా మారుమనస్సు పొంది దేవుని చిత్తమును విపరీతములను ఎదుర్కొన్నాడు. మరలా మారుమనస్సు పొంది దేవుని చిత్తమును చేసి ముగించారు. దేవుని యొక్క ప్రణాళిక, జ్ఞానము గ్రహింపజాలనివి; వాటిని మొత్తము దేవుడు ఒకే సమయములో చెప్పినట్లయితే మనము అర్థం చేసుకొనుటకు సాధ్యపడదు. మనము ఒక్కొక్క భాగముగా లోబడే కొలది చెప్తూనే ఉంటారు.

దేవుని యొక్క చిత్తమునకు ఉజ్జీవ ప్రణాళికకు లోబడి. ఆయన చూపించే దిక్కునకు వెళ్ళే యవ్వనస్థులను దేవుని యొక్క హృదయం వెదకి వెళ్ళుచున్నది. దేవుడు వెదకే యవ్వనస్థుడు నీవై యుండవచ్చును! నీవు అప్పగించుకొన్నట్లయితే ఆయన యొక్క అద్భుత నడిపింపుదలను నీ జీవితములోను చూడగలవు.

దేవునికి లోబడి ఆయన చూఫించే దిక్కునకు ప్రయాణించిన ప్రతి ఒక్క అపోస్తలులు ఒక పెద్ద ఉజ్జీవమును వారి పట్టణములోను దేశములోను తీసుకొనివచ్చారు.

దేవుడు చూపించు దిక్కును ధృఢంగా నిర్ణయించుకొని. త్వరితముగా సందేశ పనిని చేయుటకు తీవ్రపడండి.

దాహముతోను, భారముతోను జీవించే భారత ప్రజలు. దేవుని వైపు తిరిగే దిక్కును చూపించుటకు మీ వంటి తిమోతిలు లేవ వలెను.

**లేవు యవ్వన కుమారుడా, కుమార్తె!**
**దేవుడు వెదకే తిమోతి నీవే!!**

క్రీస్తు పరిచర్యలో
మోహన్ సి.లాజరస్

# ఇది కాదు Trendu...!

హలో Friends, గడచిన నెలలో ఆత్మలో మాదిరిగా ఉండవలెను అని చూశాము. ఈ నెలలో విశ్వాసములో ఎలా మాదిరిగా ఉండవలెను అని చూద్దాం.

## విశ్వాసములో మాదిరి



యేసయ్యను ఎరుగనివారు యేసయ్యను అంగీకరించుటకు ఆటాంకముగా అనేక కారణములు ఉండినను. అందులో ముఖ్యమైన కారణం సాక్ష్యము లేకుండా జీవించే క్రైస్తవులు. క్రైస్తవులు సాక్ష్యులుగా లేదా మాదిరిగా ఉండి జీవించి యుండినట్లయితే సువార్త ప్రకటించకుండానే అనేకులు యేసయ్యను అంగీకరించియుండెదరు. మహాత్మ గాంధీగారు కూడ ఒకసారి బేటీలో నాకు క్రీస్తు అంటే ఇష్టం; కాని క్రైస్తవులంటే ఇష్టం లేదు, కారణం క్రైస్తవులు యేసు బోధించినట్లు నడుచుకొనుట లేదు అని చెప్పారు. ఇంకొక స్థలములో "క్రైస్తవులు క్రీస్తువలె జీవించినట్లయితే ఇండియాలో ఒక హిందూ కూడ ఉండరు" అని చెప్పారు. యేసయ్యను ఎరుగనివారికి మాత్రం కాదు, విశ్వసించే మనము మాదిరిగా ఉండవలెను. థెసలోనిక్కియా సంఘము మాసిదోనియ మరియు అకయాలో గల విశ్వాసులకు మాదిరి ఉన్నందువలన. అదేవిధంగా మనము మాదిరిగా ఉండవలెను.

మనము విశ్వాసములో మాదిరిగా ఉండవలెను. నేడు మన విశ్వాసమును చూచి ఇతరులు విశ్వాసములో బలమొందుచున్నారా? లేద బలహీనపరచబడుచున్నారా? నేడు ఎటువంటి పరిస్థితిలోను దేవుని ఆనుకొనియుండవలెను అని బోధించే సేవకులలో కొందరు వారికి ధనము అవసరమైనప్పుడు ఇతరులను వెదకి వెళ్లుట విశ్వాసములో మాదిరి కాదు. లేఖనములో శతాధిపతియొక్క విశ్వాసమును చూసి యేసు ఆశ్చర్యపడ్డారు (మత్తయి. 8:10). కనాను స్త్రీ యొక్క విశ్వాసమును చూచి "నీ విశ్వాసము గొప్పది" అనెను (మత్తయి 15:28). అదే విధంగా అబ్రాహాము తన యొక్క శరీరము మరణించినప్పుడు శారా యొక్క గర్భము మరణించినప్పటికి దేవుడు ఎలాగైన తనకు బిడ్డను అనుగ్రహించును అని విశ్వసించెను. నేడు అబ్రాహాము మనకు మాదిరిగా ఉన్నారు. వీరందరు విశ్వాసములో మాదిరిగా ఉండినను మనకు ఎప్పటికి మాదిరిగా యేసయ్యను ఉంచుకొనవలెను. యేసు ఎల్లప్పుడు తండ్రిని విశ్వసించి తండ్రి యొక్క మాటకు లోబడి మనకు మాదిరిని ఉంచి వెళ్ళియున్నారు.

ప్రియమైన యవ్వనస్థులారా! ఇతరులు విశ్వాసములో బలమొందునట్లుగా మనము విశ్వాసములో మాదిరిగా ఉండవలెను. ఇతరులు విశ్వాసములో తొట్రుపడునట్లుగా మనము మాదిరిగా ఉండకూడదు. "లోకమును జయించిన విజయము మన విశ్వాసమే" (1 సమూయేలు 5:4) అనే వాక్యమును బట్టి, మనము విశ్వాసములో ధృఢముగా ఉండి సాతానును జయించి జీవించే సాక్ష్యము కలిగిన జీవితమును చూసి అనేకులు క్రీస్తు వద్దకు రావలెను. కాబట్టి యేసయ్యను మాదిరిగా ఉంచుకొని ఇతరులకు విశ్వాసములో మాదిరిగా జీవించుటకు తీర్మానించుకొనవలెను...!

**యేసయ్య మీవలె నేను ఇతరులకు విశ్వాసములో మాదిరిగా ఉండుటకు సహాయము చెయ్యండి.**

# నూతన సృష్టి!

**దక్షిణ తమిళనాడులో యేసయ్యను ఎరుగని కుటుంబములో జన్మించి, పాప అలవాట్లనుంచి బానిసై, చావు వైపు వెళ్ళినప్పుడు దేవుని ద్వారా విడిపించబడి.**



**నేటికి అనేకులకు వైరాక్యముతో సువార్తను ప్రకటించుచున్న యవ్వనస్థుని జీవితము ఎలా మారినది ఆయన వద్ద అడిగి తెలుసుకుందామా?**



## మీ యొక్క కుటుంబము మరియు యవ్వనప్రాయమును గురించి చెప్పండి?

నా పేరు నంబిరాజన్. నేను తిరునల్వేలి జిల్లాలో యేసయ్యను ఎరుగని మిక్కిలి భక్తి వైరాక్యము కలిగిన కుటుంబములో నా యొక్క తల్లిదండ్రులకు జ్యేష్టకుమారునిగా జన్మించాను. నాకు ఒక తమ్ముడు, ఒక చెల్లెలు ఉన్నారు. నా యొక్క తండ్రి డ్రైవరుగా ఉన్నారు. నా తమ్ముడు, చెల్లెలు ఇద్దరు ప్రైవేటు సంస్థలో ఉద్యోగము చేయుచున్నారు. నేను ఒక Plumber & Electrician గా పనిచేయుచున్నాను. మా కుటుంబము మిక్కిలి దైవ నమ్మకము కలిగిన వారు. చిన్న వయస్సులోనే నాలుగు సార్లు గుడికి వెళ్ళి గుండు గీయించుకొన్నాను. మంగళ, శుక్రవారాలలో పూజలు చేసేటువంటి చాలా ఆచారాలను పాటిస్తూ వచ్చాము. సంవత్సరాన్నికి ఒక సారికి కుల దేవుని గుడికి కుటుంబముగా వెళ్ళి పూజ చేసి వచ్చేవాళ్ళము. నాకు ఎక్కువగా దైవ నమ్మకము కలదు. మిక్కిలి భక్తి వైరాక్యముగా ఉండేవాడిని. క్రైస్తవులని చూస్తేనే నాకు నచ్చదు. మార్గశినెల ఉదయమున 5 గంటలకు లేచి నామము గీసుకొని భజనకు వెళ్ళేవాడిని. ఇలా చిన్న వయస్సు నుంచి మిక్కిలి భక్తిగా పెంచబడ్డాను.

## భక్తిగా పెంచబడ్డారు... మీ చదువును గురించి చెప్పండి?

చదువులో మంచి Average Student మాత్రమే. నా యొక్క progress report చూసేటప్పుడంతా నాన్నగారి వద్ద చాలా దెబ్బలు, తిట్లు తీసేవాడిని. నన్ను 'ఆవు మేపు పో' అని చెప్పేవారు. చదువు నాకు ఎక్కనే లేదు. నాన్నగారి వద్ద రిపోర్ట్ కార్డు చూపించుటకు భయపడి నేనే సంతకం చేసెవాడిని. దానికి కూడ ఎక్కువగా దెబ్బలు తినేవాడిని. 10వ తరగతి వరకు చదివి ఎలాతో విజయం సాధించాను. పదవ తరగతి పాస్ అయినదే పెద్ద విషయం. దాని ఇంకా చదవలేను అని చెప్పి చదువును ఆపివేసి. పనికి వెళ్ళుటకు ప్రారంభించాను. అప్పుడు ఒక అన్నగారు, "ఎందుకు నీవు పనికి వెళ్ళుచున్నావు? IT చదివినట్లయితే నీకు మిక్కిలి ప్రయోజనకరముగా ఉండును" అని చెప్పినందువలన IT మెకానిక్ లో ఒక సంవత్సరం చదివాను. అప్పుడూ కూడా నాకు చదువు రాలేదు. ఇదే నా యొక్క యవ్వన ప్రాయ కాలముగా ఉండినది.

## చదువు ఎక్కలేదు... అలాగైతే దాని తరువాత ఏమి చేశారు?

చదువు ముగిసిన తరువాత నాన్నగారి స్నేహితుని workshopలో ఉద్యోగమునకు చేర్పించారు. అక్కడ 1½ సంవత్సరములు బాగా పని చేశాను. నా యొక్క యజమాని ఒక Chain Smoker అయినందువలన ఆయన smoke చేయుటకు చూసి నాకు ఒక కోరిక కలిగినది. అయినను నేను దానిని చెయ్యలేదు. ఆ సమయములో నాకు చాలా మంది స్నేహితులు లభించారు. వారితో కలిసి ఊర్లు తిరుగుట. ఏరియాలో మనల్ని చూస్తే అందరు భయపడవలెను. పెత్తనం చూపించవలెను అని పలు విషయములను మేము కలిసి చేసేవాళ్ళము. పొగత్రాగుట, గంజా వంటి మత్తు పదార్థములు నా స్నేహితులు వినియోగించేవారు. నాకు ఇచ్చేవారు. నేను వద్దంటే, "ఈ వయసులో దీనిని చెయ్యకుండా, ఏ వయస్సులో చేయ బోతావు" అని అడిగేవారు. మొదటగా కొంచెం కష్టముగా ఉండినను, ఉపయోగించుట ప్రారంభించిన తరువాత బాగా ఉండినది. దానిని కొనసాగించాను. కాని దానికి తరువాత పెద్ద సమస్య వస్తుంది అని అప్పుడు నాకు తెలియలేదు.



## అయ్యయ్యో... చిన్న వయస్సులోనే మత్తు పదార్థాలు వినియోగించిన తరువాత మీ జీవితము మారినదా?

మత్తుపదార్థాలకు బాగ బానిసయ్యాను. అందువలన ఉద్యోగమును కోల్పోయాను. కాలక్రమేణా ఇంట్లో దొంగలించి పొగత్రాగుట వంటి అలవాట్లకు ఖర్చు చేశాను. స్నేహితులకు కూడా కొని ఇచ్చుటకు ప్రారంభించాను. మత్తు పదార్థాలకు బానిసైనందువలన మిక్కిలి మానసిక ఒత్తిడి కలిగి, తప్పుడైన నిర్ణయం తీసుకునే స్థాయికి చేరాను.



తప్పుడైన నిర్ణయం తీసుకునేందుకు ముందుగా చివరిగా ఎవరి వద్దనైన దీనిని చెప్పేసి మరణించుదాం అని నాకు తెలిసిన ఒక అత్తగారి వద్ద చెప్పుదాం అని వెళ్ళాను. అప్పుడు వారు నన్ను నాలుమావడిక్కు తీసుకుని వచ్చారు.
ఆ రోజు మోహన్ uncle పాపమును గురించి, పాపము భయంకరమైనది అనే దానిని గురించి మాట్లాడారు. అది నాకొరకే మాట్లాడినట్లు ఉండినది. ప్రార్థన సమయములో, "ఒక యవ్వనస్థుడు ఈ కూడిక ముగిసిన తరువాత ఆత్మహత్య చేసుకొనవలెనని నిర్ణయించుకొని వచ్చియున్నారు. కాని నేడు ప్రభువు మీకు విడుదలను అనుగ్రహించి, మిమ్మల్ని జీవింపజేయబోవుచున్నారు" అని చెప్పినప్పుడు, ఒక ప్రకాశవంతమైన వెలుగు నన్ను ముట్టినవెంటనే నాకు తెలియకుండానే వెనుక వైపు ఉండిన నేను ముందుకు వెళ్ళాను. అప్పుడు నాలో పోరాడుచున్న దురాత్మ బయటికి వచ్చినది. నేను ఒక క్రొత్త మనిషిగా మారాను.

## సూపర్... క్రొత్త మనిషిగా మారిన తరువాత మీ జీవితములో కలిగిన మార్పులు ఏమి?

దాని తరువాత ఆ పాప అలవాట్లు ఏదీ కూడ లేదు. నాకు ఉద్యోగము లభించింది. నా జీవితమును ప్రభువు ఆశీర్వదించుటకు ప్రారంభించారు. 2022వ సంవత్సరం నాలుమావడిలో నిర్వహించిన యవ్వనస్థుల శిబిరములో కలుసుకొన్నప్పుడు Mohan uncle, Vincent uncle సువార్త ప్రకటించుట యొక్క ఆవశ్యకతను, ప్రార్థనను గురించి మాట్లాడారు.

దేశములో ప్రజలు అవసరతలతో ఉన్నారు అనే దానిని ఎరిగిన నేను నాకు లభించిన సమయములలో సువార్తను ప్రకటించుటకు నన్ను అప్పగించుకున్నాను. సెలవు రోజులలో తిరునల్వేలి ప్రాంతములో గల యవ్వనస్థులతో కలిసి, సువార్త పరిచర్య చేయుటకు ప్రారంభించాను. కరపత్రములు ఇచ్చి సువార్తను ప్రకటించుట ద్వారా అనేకమంది ప్రజలను ప్రభువు వైపు త్రిప్పుటకు సాధ్యపడింది.

## సూపర్… సువార్త ప్రకటించుటకు ప్రారంభించారు… మీరు సువార్త ప్రకటించి ప్రార్థించినప్పుడు ఏదైన అద్భుతము జరిగినదా? దానిని చెప్పగలరా?

మేము గ్రామ పరిచర్యకు వెళ్ళినప్పుడు, "ఇతర మతస్థులకు ఇక్కడ అనుమతి లేదు" అని బోర్డు ఉంచబడిన ఊరిలో మేము బృందము వారు మమ్మల్ని వదిలి వెళ్ళారు. మనుష్యుల నడవని ఒక గ్రామముగా ఉండినది. కొంత దూరం నడిచి వెళ్ళినప్పుడు 2 అవ్వలు ఒక దిన్నెమీద కూర్చొని మాట్లాడుచున్నారు. వారి వద్ద "యేసు మిమ్మల్ని ప్రేమించుచున్నారు" అని చెప్పి కరపత్రము ఇస్తూ ఉండేటప్పుడు, "వ్యాధిగ్రస్థుల కొరకు ప్రార్థించండి" అని పరిశుద్ధాత్ముడు తనవద్ద మాట్లాడుచున్నట్లుగా నాతో వచ్చిన అన్నగారు చెప్పారు. వెంటనే ఆ అవ్వగారి వద్ద "ఈ గ్రామములో ఎవరైన వ్యాధితో ఉన్నారా? వారికి మేము ప్రార్థిస్తాము" అని చెప్పాను. వెంటనే వారు "ఆ చివరి ఇంట్లో ఒకరు అనేక రోజులుగా వ్యాధితో ఉన్నారు" అని చెప్పారు. మేము కూడా ఆ ఇంటిని వెదకి చివరి భాగమునకు వెళ్లి అక్కడ ఉండిన ఒక అమ్మగారి వద్ద విచారించినప్పుడు వారు మమ్మల్ని ఆ ఇంటికి తీసుకొని వెళ్ళారు. లోపలికి వెళ్ళినప్పుడు ఆ అయ్యగారు urine bagతో పడుకొనియున్నారు. "నేను యేసయ్యను ఎరుగని కుటుంబమునుంచి రక్షించబడ్డాను" అని నాయొక్క సాక్ష్యమును చెప్పి సువార్తను ప్రకటించి మేము ఇద్దరు ఆయనకొరకు ప్రార్థించాము. ప్రార్థించుచున్నప్పుడు పరిశుద్ధాత్ముడు దిగి ఒక దర్శనమును చూపించి, "ఆయనను లేచి నడవమని చెప్పు" అని చెప్పినవెంటనే, ఆ అయ్యగారి యొక్క చేతిని పట్టుకొని "లేచి నడవండి" అని చెప్పినవెంటనే ఆయన లేచి నడిచారు. ఒక్క మాటకూడ మాట్లాడని వక్తివద్ద "నోరు తెరచి యేసు అని చెప్పండి" అని చెప్పిన వెంటనే యేసు గట్టిగా పిలిచారు. మేము ప్రార్థించి వచ్చిన ఒక వారము తరువాత విచారించినప్పుడు, ఆయన పూర్తిగా స్వస్థపరచబడి ఉద్యోగమునకు వెళ్ళుచున్నట్లుగా చెప్పారు. నేడు ఆ కుటుంబము పూర్తిగా యేసయ్యను అంగీకరించి, సంఘమునకు వెళ్ళుచున్నారు.

## యవ్వనస్థులకు ఏమి చెప్పదలచుకున్నారు?

యవ్వనస్థులైన మనకు ఈ యవ్వనప్రాయములో సాతాను కీడైన విషయములను మంచి విషయములుగా చూపించి పాపములో పడద్రోయును. సాతాను యొక్క ఉచ్చులకు మనము తప్పించుకొనవలెనంటే ప్రభువు యొక్క వాక్యమును చదివి ధ్యానించి హృదయములో ఉంచుకొనవలయును. లేఖన వాక్యము వలన మాత్రమే సాతానును మనము ఎదుర్కొనగలము. అంతేగాక దేవునిని విశ్వసించవలెను. అప్పుడే సాతాను వేసే ఉచ్చులనుంచి మనలని కాపాడుకొనుటకు సాధ్యపడుతుంది. మనల్ని ఈ ఉజ్జీవములో ఉపయోగించును.



**ప్రియమైన యవ్వనస్థులారా! యేసయ్యను ఎరుగని కుటుంబములో జన్మించి, భక్తిగా ఎదిగిన సహో. నంబిరాజన్ గారిని పాపపు ఉచ్చులోనుంచి విడిపించి, జీవమును కాపాడి నేడు ఆయన ద్వారా ప్రభువు గొప్ప విషయములను చేయుచున్నారు. మీరు కూడ పాపపు ఉచ్చులో ఉన్నాను నన్ను విడిపించువారు ఎవ్వరు లేరు అని కలతతో నిలిచియున్నారా? యేసయ్య వైపు చూడండి… మిమ్మల్ని విడిపించి ఆయన బిడ్డగా మార్చి అనేకులకు ఆశీర్వాదకరముగా ఉంచును.**



# క్రీస్తు కొరకు స్థిరంగా నిలిచిన శిష్యులు!



క్రీస్తుకొరకు నిలిచియుండిన శిష్యులు అనే శీర్షికలో ఈ నెల సాధు సుందర్ సింగ్ గారిని గురించి చూడబోవుచున్నాము. ఆయన పంజాబ్ రాష్ట్రంలో గల రాయ్‌పూర్ అనే స్థలములో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు సిక్కు మతమునకు చెందిన వారైయున్నారు. వీరు క్రైస్తవులను తీవ్రంగా వ్యతిరేకించారు. మిషనరీల మీద రాళ్ళను బురదను రువ్వి తాకిడి చేసేందుకు ప్రేరేపించేవారు.

బుద్ధుని మీద అపారమైన భక్తి శ్రద్ధలతో పెంచబడిన సాధు సుందర్ సింగ్ ఒక దశలో మిక్కిలి ఆందోళనతో మనస్సులో సమాధానము లేకుండా ఉన్నారు. నిజమైన దేవుడు ఒకరుంటే “మిమ్మల్ని నాకు చూపించండి, రక్షణకు తగిన మార్గమును సమాధానమును మీరు నాకు అనుగ్రహించవలెను” అని చెప్పి ఆయన ప్రార్థించుటకు ప్రారంభించారు. ఆ సమయమునందు ఆ గదిలో పెద్ద వెలుతురు కలిగినది. అందులో ఆయన యేసు క్రీస్తు యొక్క ప్రతిబింబమును చూశారు. ఆయన తన యొక్క చీలలచేత కొట్టబడిన తన హస్తములను సుందర్కు చూపించి ‘నేను మీ యొక్క రక్షకుడిని’ అని చెప్పారు. అప్పుడే సుందర్ యొక్క హృదయము మహాగొప్ప సంతోషముచేత నిండినది. ఆయన జీవితము మొత్తము మార్చబడినది.

సుందర్ క్రైస్తవునిగా మారుటకు తీసుకున్న నిర్ణయమును చూసి ఆయన యొక్క కుటుంబము మొత్తమే దిగ్భ్రాంతికి లోనయ్యారు. అందువలన సుందర్ ఇంటినుంచి వెలివేయబడ్డారు. తినుటకు తిండి, బసచేయుటకు నివాసస్థలమో లేకుండా ఒక చెట్టు క్రింద బసచేశారు. కొద్ది రోజులకు తరువాత మరల అతని ఇంటిలోనికి చేర్చుకోబడ్డారు. కాని ఇంటికి బయట ఆహారము అందించబడినది. అయినను మనస్సులో సంపూర్ణ సంతోషముతో యేసు క్రీస్తు కొరకు అన్నింటిని ఓపికగా భరించారు. చివరిగా విషం ఇవ్వబడి ఇంటినుంచి వెలివేయబడి రోగియైన పరిస్థితిలోనికి నెట్టివేయబడ్డారు. అయినను అతని వద్ద ప్రేమ కలిగిన ప్రభువు ఆయనను మరణశయ్యనుంచి విడిపించారు.

సాధు సుందర్ సింగ్ తనను సంపూర్ణముగా క్రీస్తు హస్తములో అప్పగించుకొన్నారు. ఇంకా కాళ్ళు పరుగులెత్తు క్రొత్త నిబంధనతో తనను ఆవహించిన క్రీస్తు కొరకు ఆయన బయలుదేరి వెళ్ళారు. “అయితే మన ప్రభువైన యేసు క్రీస్తు సిలువయందు తప్ప మరి దేనియందును అతిశయించుట నాకు దూరమవునుగాక; దానివలన నాకు లోకమును లోకమునకు నేనును సిలువవేయబడియున్నాము” (గలతీ. 6:14) అనే వాక్యమును తన యొక్క జీవితము యొక్క లక్ష్యముగా ఆయన కలిగియున్నారు.

“నా మీద గల ప్రేమచేత యేసు క్రీస్తు తనను త్యాగం చేశారు. అదే విధంగానే నేను కూడా యేసు క్రీస్తుమీద గల నా యొక్క ప్రేమచేత నన్ను త్యాగం చెయ్యవలెను” అని ఆయన మాటిమాటికి చెప్పేవారు. పలు సందర్భాలలో పలు రకాలుగా ఆయన హింసించబడేటప్పుడు, ఆయన సంతోషముతోను సహనముతోను ఉండుటను చూసిన అనేకులు ఆయన సందేశమును అంగీకరించుటకు వచ్చారు.

క్రీస్తు కొరకు స్థిరంగా నిలిచియుండిన ఈ సాధు సుందర్ సింగ్‌వలె మనము ఏ పరిస్థితిలోను క్రీస్తు మీద కలిగిన ప్రేమచేత ఆయన కొరకు జీవించెదము. మన ద్వారాను దేవునియొక్క నామము మహిమ పరచాబడును, ఆమెన్.



Heart Beat

# IPS


ప్రియమైన అన్న!
నేను చిన్న వయస్సునుంచి IPS కావలెనని లక్ష్యముతో బాగ చదువుతూ వచ్చాను, నాకు ఇప్పుడు 24 ఏండ్లగుచున్నది. UPSC పరీక్ష 2 సార్లు వ్రాసి ఓటమి పాలయ్యాను, మిక్కిలి సొమ్మసిల్లిపోయిన పరిస్థితిలో, నా యొక్క పాత కళాశాల స్నేహితులు సమయమును వృధ్ధా చేయుటకు ప్రారంభించాను.
ప్రతిసారి నన్ను IPS ఆఫీసరుగా కలగని అది ఫలించలెదే అనే మానసిక ఒత్తిడి, దాని ఫలితముగా ఒక స్నేహితుని యొక్క సలహాచొప్పున నా లక్ష్యమును మరచి ఇంకొక ఉద్యోగములో చేరాను.
ప్రతిరోజు 5 మొదలుకొని 6 గంటలవరకు చదువులో శ్రధ్ధవహించి చదివిన నాకు విజయము లభించలేదు అనే విరక్తితో కొంచెం దిక్కును మార్చి. తప్పుడైన అలవాట్లకు బానిసైపోయాను. జీవితమును ఉన్నత లక్ష్యముతో ప్రారంభించిన నేను, నేడు జారిపోవుచున్నాను. నన్ను తలంచి నా తల్లిదండ్రులు మిక్కిలి దుఃఖపడుచున్నారు. నాకు ఏమి చెయ్యాలి తెలియలేదు. మిక్కిలి సొమ్మసిల్లిపోయి విరిగిన జీవితములో ఓటమి చెందినవానిగా ఉన్నాను. నేను లేచుటకు సాధ్యపడుతుందా? Lifeలో Second Chance దొరుకుతుందా? నేను లేచుటకు Help చెయ్యండి! Please.

- శరత్, కృష్ణగిరి.

ప్రియమైన తమ్ముడు శరత్, మీ మనస్సులో గల వేదన నాకు తెలియుచున్నది. కఠోరశ్రమకు ఫలితం లభించును అనే నమ్మకముతో చదివి, విజయమును పొందకుండా ఓటమిని చవిచూసినది ఎంత ఏమార్పును వేదనను కలిగించినది అని అర్థమగుచున్నది. ప్రతిసారి IPS ఆఫీసరుగా మిమల్ని మీరే మీ కలలో చూసినది, నిజముకాలేదు అనే మానసిక ఒత్తిడి అర్థమగుచున్నది.

శరత్, UPSC, IPS పరీక్ష అనేది మిక్కిలి అందమైన లక్ష్యము. అందరు విద్యార్థులకు, యవ్వనస్థులకు ఈ చదువునో, మార్గమునో ఎన్నుకొనుటలేదు. కారణం ఒక వైపు ఎక్కువ ఇష్టం లేదు, మరోవైపు కఠోరముగా శ్రమించవలెను, నిద్రమేల్కొని చదవవలెను అని ఇలా పలు సవాళ్ళు ఉన్నందువలన, పలువురు ఆ వైపే చూడటంలేదు.


మంచి ఉద్దేశమును నిర్దేశించుకొనిన మీరు, దాని మార్గమును ప్రణాళికబద్ధతను పాటించనిది ఎందుకు? 2 సార్లు ఓటమీ, మీ జీవితము యొక్క ఓటమి అని తలంచినదే తప్పు. ఇంకా 4 సార్లు ప్రయత్నించియుండవచ్చునే. మీ యొక్క స్థాయి మరియు మీ యొక్క సామాజిక నేపథ్యమును ఆధారముగా, ప్రతియొక్క Category ప్రజలు ఇన్ని సార్లు ప్రయత్నించవచ్చును అని ప్రభుత్వము రూపొందించియుండుట మీకు ఎందుకు తెలియలేదు. 2 సార్లు ప్రయత్నించి వదిలివేయకుండా ఎలా విజయమును స్వతంత్రించుకొనుట సాధ్యమవుతుంది.



పలు ఓటములకు తరువాతనే అబ్రాహాము లింకన్ అమెరికా అధ్యక్షునిగా విజయము సాధించాడు.

బల పరచబడే ఓటములకు తరువాత థామస్ అల్వా ఎడిసన్ మిక్కిలి పెద్ద Light Bulbను కనిపెట్టి విజయము సాధించారు.

చాలా రకాలైన చెప్పుకోలేని ఓటములకు తరువాతనే Steve Jobs, Apple కంపెనీని స్థాపించారు. ఇలా చెప్తూనే వెళ్ళవచ్చును...



కొన్ని సార్లు ప్రయత్నించి వదిలివెయ్యకుండ, విరక్తి సొమ్మసిల్లుట కలుగును. అయినను పట్టువదలని ప్రయత్నము ఆత్మవిశ్వాసము కోల్పోకుండా పరిగెత్తినట్లయితే విజయము నిశ్చయము అనేదానిని మరచిపోకూడదు.

## మీరు చెయ్యవలసినది...

- మీ లక్ష్యమైన IPS studiesకు మరలా వ్రాయవలెను.
- ఈ సారి 2 సార్లు కాదు; జయించే వరకు ప్రయత్నము చేసేదను అని నిర్ణయించుకొనవలెను.
- 5 నుండి 6 గంటల సేపు తీసుకొని చదువవలెను. చదవలేనందువల్లనే 2 సార్లు ఓటమి అనేది మీకు అర్థమయ్యిఉండవచ్చును. అందువలన చదివే సమయమును హెచ్చించుటకు ఏమి చెయ్యబోవుచున్నారు అనేదానిని ఆలోచించవలెను. కనిష్ఠంగా 10-14 గంటల సేపు చదవవలెను.
- థామస్ అల్వా ఎడిసన్ లాగ 10,000 సార్లు ఓటమినికాదు, ఆ సారి ఆయన light Bulb వెలగదు, ఇంకొక పద్ధతి కలదు అని ఇంకొక ప్రయత్నం చేసినట్లుగానే, మానసిక ధృఢత్వము, జయించెదను అనే మానసిక శక్తి కలిగియుండవలెను.
- ఆ సమయములో లక్ష్యమును వదిలి, వెనుతిరుగకూడదు, లక్ష్యమును మార్చుటకు తలంచకూడదు.
- శరత్, 'IPS అనే Badge Shoulderలో ధరించే వరకు విశ్రమించను' అనే ధృఢత్వము మనసులో ఉండవలెను.
- ఏ తల్లిదండ్రులైతే వేదనపడ్డారో, అదే తల్లిదండ్రులు ఆశ్చర్యపడునట్లు చదువుటకు యత్నించండి, సాధించి చూపించండి.

## మీరు నివారించవలసినది...

- ఉద్దేశము కొరకు అనవసరమైన అలవాట్లను వదిలివేశారో, పాత స్నేహితులను తొలగించారో, వారి వైపు, వారికి దగ్గరలో వెళ్ళుట పూర్తిగా చెయ్యకూడదు.
- ఏ ఓటమి మిమ్మల్ని వెనుకవైపు వెళ్ళునట్లు చేసినదో, ఆ ఓటమి ఒకవేళ మరలా మిమ్మల్ని ఎదుర్కొన్నట్లయితే, సొమ్మసిల్లిపోయి తిరుగకూడదు. బదులుగా "ఇంకా ఒక్కసారి ప్రయత్నించెదను" అని ముందుకు సాగవలెను.

శరత్, ఒకసారి మీ లాగే దావీదు అనే ఒక మనిషి కూడ సమస్తమును కోల్పోయి, మిక్కిలి సొమ్మసిల్లిపోయారు. కాని ప్రభువు ఆయనను బలపరచి, మరలా యుద్ధం చేయుటకును తన శత్రువులను వెంబడించి పోయి తాను కోల్పోయినదానిని మరలా పొందుకొనుటకు సహాయము చేశారు.



దావీదును మరలా ప్రయత్నించి నమ్మకముతో పోరాడి, ఆయనకు పెద్ద విజయమును అనుగ్రహించిన దేవుడు, మీకు కూడ విజయమును అనుగ్రహించును. భయపడకుణ్ఢి, నమ్మకముతో ముందుకు సాగండి. ఈ సారి దేవుడు మిమ్మల్ని బలపరచును.

"సొమ్మసిల్లినవారికి బలమిచ్చువాడు ఆయనే శక్తిహీనులకు బలాభివృద్ధి కలుగజేయువాడు ఆయనే" (యెషయా 40:29).

***All the Best Sarath, IPS.***



# ఉపద్రవములో ఘనపరచబడుదురు !!





**దేవుని ప్రేమించువారికి, అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడిన వారికి, మేలు కలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవని యెరుగుదుము. (రోమీయులకు 8:28).**

యేసుక్రీస్తువద్ద ప్రేమనుకనుపరచేవాళ్ళకు సమస్తము సమకూడి జరుగుచున్నవి. కీడును మేలుగా మార్చే దేవుడు, నేడు మీ జీవితములో ఉండే కీడులను మేలుగా మార్చబోవుచున్నాడు. పిల్లలు పరీక్షలో తక్కువగా మార్కులు సాధించినట్లయితే వెంటనే తప్పుడైన నిర్ణయమును తీసుకుంటారు. ఆ ఓటములకు మేలు ఉన్నది. అన్నదానిని అర్థం చేసుకొనవలెను. దేవుని వద్ద ప్రేమను చూపించే ఒక బిడ్డకు ఓటమి ఏర్పడినట్లయితే, ముగింపు మేలుగా ఉండును. ఒక దేవుని బిడ్డ నష్టముల మధ్యలో నడిచి వెళ్ళినట్లయితే సొమ్మసిల్లి పోకూడదు.




ఆ నష్టమును ప్రభువు లాభముగా మార్చబోవుచున్నాడు అని విశ్వసించవలెను. దేవుని పిల్లలు నిందలు, శ్రమల మధ్యలో వచ్చినట్లయితే, రేపటికి అదే స్థలములో ఘనపరచబడెదరు, హెచ్చించబడెదరు. సమస్తము మేలుకు అనుగునముగా జరుగును అనేదే ప్రభువు అనుగ్రహించిన వాగ్దానము. నేడు మీ జీవితములో జరిగే సమస్త కీడులు మేలుగా మార్చబోవుచున్నారు. ముగింపు మేలుగా ఉండును.

## ఉపద్రవములో యోసేపుయొక్క హెచ్చుదల

**చదువుము – కీర్తనలు 105:17-22**

యాకోబు కుమారుడైన యోసేపు. యాకోబు పెద్ద ఐశ్వర్యవంతుడు. ప్రభువు ద్వారా ఆహ్వానించబడి ఆశీర్వదించబడినవారు. యాకోబుకు, యోసేపు కనిష్ట కుమారుడు అయినందువలన అతనిని మిక్కిలి గారాబముగా పెంచుచు వచ్చారు. యోసేపు యొక్క 17వ ఏట ప్రభువు ఒక దర్శనమును అనుగ్రహించియున్నారు అనగా 'ప్రభువు నన్ను నా సహోదరులకన్నా హెచ్చించబోవుచున్నారు' అనే విధంగా. మేలును ఎదురుచూస్తున్న యోసేపుకు అన్ని వ్యతిరేకంగా జరుగుచుండినవి. ఈర్ష్య కలిగిన అతని యొక్క స్వంత సహోదరులు. వ్యాపారుల వద్ద అతనిని అమ్మివేసినందువలన, ఐగుప్తు దేశము యొక్క ప్రభుత్వ అధికారి పోతీఫరుకు అమ్మి బానిసగా కొనిపోబడినాడు. యోసేపు, పెద్ద కోటీశ్వరుడు కుటుంబమునుంచి బానిసగా ఐగుప్తు వచ్చుచున్నాడు.



‘ప్రభువు ఉన్నత స్థానములో ఉంచెదను అని దర్శనముననుగ్రహించారే, నేను ఇప్పుడు బానిసగా వచ్చియున్నానే’ అని యోసేపు సొమ్మసిల్లి పోకుండా, ప్రభువునందు సంతోషముగా ఉన్నారు. సమస్యలు కొనసాగుతూనే ఉన్నాయి. ఒక స్త్రీ ద్వారా చేయని నిందను మోపి యోసేపు చెరశాలలో వేయబడ్డారు. సంకెళ్ళచేత, జైలులో బంధించబడ్డారు. జీవించవలసిన యవ్వన ప్రాయము జైలులో ఉన్నారు. ‘నా సహోదరులు బానిసగా అమ్మివేశారే, చెయ్యని నేరాన్నికి చెరశాలకు వచ్చానే, నా జీవితము ఇలాగే ముగిసిపోవునా’ అని తలంచియుండవచ్చును. కాని దేవుడు ఆయనకు అనుగ్రహించియున్న వాగ్దానమును విశ్వసించి, 13 సంవత్సరములు ఉపద్రవము, శ్రమలు మధ్యలో వెళ్ళిన యోసేపు సొమ్మసిల్లిపోలేదు, సణుగుకొనలేదు, ప్రభువును వదిలి, తొలగిపోలేదు, ప్రభువును ప్రశ్నించలేదు. ఏలయనగా ముగింపు మేలుగా ఉండును అని యోసేపుకు తెలుసును.

చెరశాలలో ఉండేటప్పుడు ఐగుప్తు యొక్క రాజా అతనివద్దకు మనిషిని పంపి పిలిపించిన రాజుకు ముందుగా నిలబడి, రాజుగారి స్వప్నమునకు అర్థం చెప్పారు. యోసేపు రాజుగారి స్వప్నమునకు అర్థమును చెప్పినవెంటనే, ‘ఇటువంటి ఆత్మను పొందిన యవ్వనస్థుని నేను చూడలేదు, నీవే ఈ దేశపు బాధ్యతలో ఉండవలెను, దేశములో క్షామ కాలములో నీవే అధికారిగా ఉండవలెను’ అని ఐగుప్తు దేశపు ప్రధాన మంత్రిగా యోసేపు నియమించబడ్డారు. ప్రభువు అనుగ్రహించిన దర్శనము నెరవేరును, కార్యము మేలుగా ముగియును అని యోసేపుకు తెలుసును. ఏ సహోదరులైతే బానిసగా అమ్మివేశారో వారి మధ్యలో, దేశమునకు అధికారిగా దేవుడు హెచ్చించ్చారు.

చెన్నైలో ఒక పెద్ద కార్యాలయములో ఉద్యోగము చేయుచున్న ఒక సహోదరుని ఒకరోజు నేను కలుసుకున్నప్పుడు మిక్కిలి దుఃఖముతో ఉన్నారు. ‘ఎందుకు దుఃఖముగా ఉన్నారు’ అని అడిగాను. నాకన్న తరువాత వచ్చిన వ్యక్తికి పదోన్నతి కల్పించారు. నాకే ఆ promotion దొరుకుతుంది అని ఎదురుచూస్తుండేవాడిని, కాని నాకు బదులుగా ఆయనకు ఇచ్చేశారు అని చెప్పారు. ప్రభువు మేలుగానే చేయును అని నేను ఎంత చెప్పినను ఆయన మనసుకు తృప్తి లభించలేదు. చివరిగా ఒక వాక్యమును చెప్పి ప్రార్థించి పంపాను. 2, 3 రోజులకు తరువాత నన్ను చూచుటకు మిక్కిలి సంతోషముగా వచ్చారు. మిక్కిలి సంతోషముగా వచ్చుచున్నారే ఏమిటని అడిగినప్పుడు, ఆయనకు Promotion ఇచ్చి ఉత్తర భారతదేశమునకు పంపివేశారు అని చెప్పారు. “మంచిది నాకు promotion లభించలేదు, దొరికియుండినట్లయితే నేను ఉత్తర ఇండియాకు వెళ్ళియుండవలసినది” అని చెప్పారు. 2 నెలలకు తరువాత ఇతనికి promotion ఇచ్చి చెన్నైలోనే ఉద్యోగము అని చెప్పారు. ప్రభువు మేలుగానే చేయును. కాని దానిని మనము అప్పుడు అంగీకరించలేదు, గ్రహించుటకు సాధ్యపడదు.

నేడు మీ ఇంట్లో, ఉద్యోగ స్థలములో వ్యాపారము చేసే స్థలములో, నివసించే స్థలములో, అబద్ధపు నింద మోపబడి, అబద్ధముగా నేరరోపణ చేయబడి కలత చెందియున్నారా? సొమ్మసిల్లి పోకుడి ! మేలుగానే ఉండును.

ప్రియమైన యవ్వనస్థులారా!
మీరు కూడ నేడు అందరి ద్వేషింపబడుచున్నానే అని కలతచెందియున్నారా? కలతచెందకుడి! యోసేపును హెచ్చించిన ప్రభువు మిమ్మల్ని హెచ్చించబోవుచున్నాడు. మీ యొక్క కుటుంబమును హెచ్చించబోవుచున్నాడు. నేడు మీరు తక్కువగా అంచనావేయబడియుండవచ్చు. కాని ముగింపు హెచ్చుదల. ఆదికాండము. 41:41లో ఐగుప్తు రాజైన ఫరో, “ఐగుప్తు దేశమంతటి మీద నిన్ను నియమించియున్నానని” అని చెప్పుచున్నారు. మిమ్మల్ని కూడా ప్రభువు హెచ్చింపబోవుచున్నాడు. కాని శ్రమలను, అవమానములను సహించుకొనవలెను. దర్శనమును వదిలి తొలగిపోకుండా దేవునికి కృతజ్ఞత చెప్పండి.
మీరు హెచ్చింపబడెదరు!!




# దిక్కును తీర్మానించు

జీవితములో విజయము సాధించుటకు ఎవరికి మాత్రం ఆశ ఉండదు. మీరు విజయవంతులుగా ఉండవలెనంటే, సరైన దిక్కులో మీ యొక్క జీవిత ప్రయాణం ఉండవలెను. లేదంటే, దిక్కును మారిపోయిన పడవవలె జీవితము మార్గము తప్పిపోవును. కాబట్టి ఈ యవ్వన ప్రాయములో సరైన మార్గమును ఎన్నుకొని అందులో ఉత్సాహముగా వెళ్ళండి. విజయము ఖచ్చితము లభించును. జీవితములో తరువాత ఏమి చేయబోవుచున్నాము? అనేది పలువురికి ఉండే ప్రశ్న. ఒక వేళ మీరు ఈ ప్రశ్నతో ఉండినట్లయితే కలతచెందకుడి ప్రభువు మిమ్మల్ని సరైన దిక్కులో నడిపించును.

"నీకు ఉపదేశము చేసెదను నీవు నడవవలసిన మార్గమును నీకు బోధించెదను నీమీద దృష్టియుంచి నీకు ఆలోచన చెప్పెదను" (కీర్తనలు 32:8) అనెను.

లోతు అబ్రాహామువద్ద నుంచి తొలగి వెళ్ళేటప్పుడు సరైన దిక్కునకు నిర్ణయించుకొని వెళ్లలేదు. సొదొమ గొమొఱ్ఱా పట్టణం ఆయన కన్నులకు ప్రభువు యొక్క తోటవలెను, సమృద్ధికలిగిన ఐగుప్తు దేశము వలెను ఉండినది. "సొదొమ మనుష్యులు



దుష్టులును, యెహోవా దృష్టికి బహు పాపులునై యుండిరి” (ఆది. 13:13) అని అని అక్కడికి వెళ్ళిన తరువాతనే అతనికి తెలిసినది. అతడు తన యొక్క కన్నులకు చక్కనిదైనబడినదో దానినే ఎంపిక చేశాడు. లోతు ఒక్క నిమిషం ఆలోచించియుండినట్లయితే ఈ తప్పును చేసేవాడు కాదు. ఇది మాత్రమే కాకుండా ప్రభువు ఆ పట్టణమును నశింపజేయుటకు బయలువెళ్ళినప్పుడు అతనిని కుటుంబమును తప్పించునట్లుగా “… ఈ మైదానములో ఎక్కడను నిలువక నీవు నశించి పోకుండ ఆ పర్వతమునకు పారిపొమ్మని చెప్పగా” (ఆది. 19:17).

కాని ఆయన దేవుడు చూపించిన దిక్కువైపు వెళ్లకుండా ఇష్టానుసారంగా వెళ్ళారు. అతను కుటుంబికులును పెద్ద దుష్ప్రభావమును ఎదుర్కొన్నారు. “ఒకని మార్గము వాని దృష్టికి యథార్థముగా కనబడును అయినను తుదకు అది మరణమునకు చేరును.” (సామెతలు 16:25). మీ చుట్టు ఉండే ప్రజలు స్నేహితులు వారివారి ఇష్టప్రకారముగా వారి దృష్టికి అనుకూలమైన దిక్కునకు వెళ్ళినను, మీరు ప్రభువు వద్ద అడిగి విచారించి సరైన దిక్కును నిర్ణయించుకొనండి. అప్పుడు మీ యొక్క మార్గములు స్థిరపరచబడును.

మన ప్రభువు కనికరము కరుణ గలవారుగా యోనా జీవితములోనుంచి నేర్చుకొనుచున్నాము. యోనా ఇష్టములేని స్థలము నీనెవె. అయినను ప్రభువు అతనిని అక్కడికి వెళ్ళుటకు ఆజ్ఞాపించారు. అయినను అతను ప్రభువు చూపించిన దిక్కునకు వెళ్ళకుండా ఆయన మనసుకు ఇష్టము కలిగిన దిక్కునకు ప్రయాణం చేయుటకు ప్రారంభించారు. 500 మైలు దూరములో గల నీనెవెకు వెళ్ళకుండా, 2000 మైళ్ల దూరములో ఉండే తర్షీషుకు బయలుదేరి వెళ్ళినందువలన పెద్ద ప్రమాదాన్ని ఎదుర్కొన్నారు. మనలో అనేకులు ప్రభువు చూపించే దిక్కునకు వెళ్ళకుండా వారివారికి ఇష్టమైన దిక్కునకు వెళ్ళుట వలన పెద్ద నష్టములు ఆందోళనలు కలిగి, జీవితము వ్యర్థమైపోవుచున్నది. ప్రభువు యొక్క మార్గములలో వెళ్ళకుండా ఆయన మీద నమ్మకము ఉంచకుండా దేవుని యొక్క ఉద్దేశములను నిర్లక్ష్యము చేయునప్పుడు మనము ఇబ్బందిపాలగుచున్నాము.

**నాకు ప్రియమైన యవ్వనస్థులారా,
నేడు మీరు ప్రభువు చూపించు దిక్కునకు వెళ్ళుచున్నారా? లేదా ఆయనను నిర్లక్ష్యపరచి ఇక్కట్లకు గురవుచున్నారా? కొంచెం నిదానించి శోధించి చూడండి. మీరు మీ మార్గములను మీ క్రియలను బాగా చక్కదిద్దండి. యేసయ్యను నమ్మి ఆయన చూపించు దిక్కునకు మీరు వెళ్ళేటప్పుడు, ఆయన హస్తము మిమ్మల్ని నడిపించుటను గ్రహించెదరు.**

**“నీ ప్రవర్తన అంతటియందు ఆయన అధికారమునకు ఒప్పుకొనుము అప్పుడు ఆయన నీ త్రోవలను సరాళము చేయును”. (సామెతలు. 3:6).**





# ప్రత్యక్షపు గుడారము

మనము ప్రతినెల ప్రత్యక్షపు గుడారము అందులోని వస్తువులను గురించి తెలుసుకున్నాము. ఈ నెల ప్రత్యక్షపు గుడారము యొక్క ముఖ్యమైన పనివారిని గురించి చూద్దాం. ప్రత్యక్షపు గుడారమునకు సాక్ష్యపు గుడారము అనే పేరు కూడ కలదు. ప్రత్యక్షపు గుడారములో యాజకులును, లేవీయులును పరిచర్య చేసెదరు.

**లేవీయులు:** యాకోబు యొక్క 12 మంది పిల్లలలో మూడవ కుమారుని పేరు లేవీ. లేవీ సంతతివారిని లేవీయులు అని పిలిచెదరు. లేవి అంటే 'హత్తుకొనియుండుట' (ఆది. 29:34) అని అర్థం. కాబట్టి లేవీయులను ఇశ్రాయేలీయులలోనుంచి విభజించి ప్రభువు తనతో హత్తుకొనజేసెను. లేవీయులు యాజకునియొక్క సహాయకులు.

**లేవీయుల ఎంపిక:** (సంఖ్యా 3వ అధ్యాయం) ఇశ్రాయేలు సంతతిలో గర్భమయి జన్మించేవారిలో జ్యేష్టునికి అందరికి బదులుగా, దేవుడు లేవీయులను, ఇశ్రాయేలు సంతతినుంచి తీసుకొన్నారు. వారు (లేవీయులు) నా వారై యున్నారు" (సంఖ్యా. 3:12). లేవీ గోత్రీకులు పరిచారము చేయుటకు యాజకుడైన అహరోనుకు ఆయన కుమారులయొద్దకు పూర్తిగా

## లేవీయుల యొక్క పనులు:

- ప్రత్యక్షపు గుడారమును పనిముట్లను కాపాడుచువచ్చారు.
- ప్రత్యక్షపు గుడారము చుట్టు బయట మాత్రమే దండు దిగి, కాపలా కాసారు.
- అన్యుడు సమీపమున రాకూడదు, వచ్చినట్లయితే చంపబడుదురు.



- అరణ్య ప్రయాణములో ప్రత్యక్షపు గుడారమునకు పనిముట్లు సామాన్లు తీసుకొని మోసికొని వెళ్ళుటకు నియమించబడినవారు.
- బయట 30 వయస్సు మొదలుకొని 50 వయస్సుగలవారు మాత్రమే ప్రత్యక్షపు గుడారములో పరిచర్య పనిని చేయుటకు బరువు మోయుటకును అనుమతించబడ్డారు.

**లేవీయొక్క కుమారులు:** లేవీ కుమారులైన గెర్షోను, కహాతు, మెరారీ అనువారి వంశీయులు కాపలాదారులుగాను బరువులు మోయువారుగాను ఉన్నారు.

**గెర్షోనీయులు:** ప్రత్యక్షపు గుడారము యొక్క వాకిలి, పైకప్పు, ప్రకారం, ప్రాకార ద్వారపు తెరయు దాని సమస్త సేవకొరకైన త్రాళ్లును. గుడారము ద్వారపు తెరయు, ప్రాకారయవనికలు మందిరమునకును బలిపీఠమునకౌను చుట్టునున్న ప్రాకార ద్వారపు తెర. రెండు గూడు గల బండ్లలో మోసెదరు. వీరు ప్రత్యక్షపు గుడారము యొక్క వెనుక వైపు పడమర నివసించెదరు.

**కహాతీయులు:** వాకిలి దక్షిణ దిక్కున దండు దిగారు. వీరు మోయుట పెట్టే మేజ దీపవృక్షము, వేదికలు ఆరాధనకు తగిన పరిశుద్ధ స్థలము యొక్క పనిముట్లను వ్రేలాడు తెరలు మరియు వాటికి సంబందించినవి. కహాతీయుల పుత్రలకు బండ్లు ఏమి ఇవ్వలేదు. భుజముల మీద మోయుటే పనిగా ఉండినది. ప్రత్యక్షపు గుడారములో కహాతీయుల పుత్రలు పనులు మహా పరిశుద్ధమైనవి. పాళెము నుంచి ప్రత్యక్షపు గుడారము బయలుదేరునప్పుడు అహరోను అతని కుమారులు మాత్రమే, పరిశుద్ధమైనవాటిని



మూయవలెను. వీరు పరిశుద్ధమైనదానిని మూసేటప్పుడు కహాతీయ వంశస్తులు దానిని చూడకూడదు, ముట్టకూడదు. దీనిని మీరి చేసినట్లయితే వారు నశించిపోయెదరు. కహాతీయులలో అహరోను మోషే జన్మించిన అమ్రాను కుటుంబము ప్రత్యేకమైనది. చూడండి, పరిశుద్ధమైనదానిని ముట్ట కూడదు, చూడకూడదు. కాని మనము పరిశుద్ధ స్థలములో కనికరమును పొందుకొనుటకును, తగిన సమయమునందు సహాయము చేయుటకును కృపను పొందుకొనుటకును ధైర్యముగా కృపాసనమునొద్దకు చేరుదము (హెబ్రీ.4:16) అని లేఖనము చెప్పుచున్నది.

**మెరారీయులు:** వీరు వాకిలి వద్ద ఉత్తరంవైపు దండుదిగి, వాకిలి వద్ద పలకలు, దాని అడ్డుకఱ్ఱలు, స్తంభములు, దిమ్మలు దాని ఉపకరణములు, మరియు దిమ్మలకు గాల మేకులు త్రాళ్లు ఎద్దుల బండిలో ఎక్కించుకొని మోయువారు. ఇట్లుండిన పరిస్థితిలో, వాకిలి దగ్గర అన్యుడు రాలేడు, ఇశ్రాయేలు ప్రత్యక్షపు గుడారము యొక్క దగ్గరలో గుడారము వేసుకొని బసచేయుటకు కుదరదు. లేవీయులు పరిశుద్ధ స్థలమునకు పోకూడదు. ప్రధాన యాజకుడు కూడ సంవత్సరమునకు ఒక్కసారి మాత్రమే వెళ్లవలెను. అయితే మనము, ముందుగా శారీరకముగా అన్యులుగా ఉండి, క్రీస్తుని చేరనివారుగాను ఇశ్రాయేలు ప్రభుత్వమునకు బయటివారుగాను వాగ్దాన నిబంధనకు అన్యులుగా ఉన్నాము. ముందు దూరముగా ఉండిన మీరు ఇప్పుడు క్రీస్తు యేసునందు క్రీస్తు యొక్క రక్తముచేత (ఎఫె.2:11-13) అని లేఖనము చెప్పుచున్నది.

## అలా అయినట్లయితే యాజకులు ఎవరు?

అందరు లేవీయులు యాజకులు కాదు. వారిలో అహరోను వంశస్తులకు మాత్రమే యాజకత్వ పరిచర్య చేయుటకు అనుమతి కలదు (సంఖ్యా. 3:10). లేవీయకాండము అంటేనే యాజకుని యొక్క ఆచారపు కాండము. లేవీ కాండము అని పేరుపెట్టినను ఆ లేఖనములో లేవీయులను గురించినది కాదు. యాజకులను గురించే ప్రత్యేకముగా చెప్పబడినది. లేవీయునికి అభిషేకము లేదు. మనల్ని దేవుడు పరిశుద్ధాత్మచేత అగ్నిచేతను అభిషేకము చేయుచున్నారు (మత్తయి 3:11). అలాగైతే యాజకులు అంటే ఎవరు? వారి పని ఏమిటి? అని తరువాయి భాగములో చూద్దాం…



# ప్రార్థించే హస్తముతో

## జూన్ 2025

## ప్రార్థన విన్నపములు!

1 మందులు తయారుచేయు కంపెనీలలో ఉద్యోగం చేసే 6.5 లక్షల మంది రక్షించబడుటకు ప్రార్థించుదాం.

2 మందులు తయారుచేయు కంపేనీలు నాణ్యమైన మందులను ఉత్పత్తి చేయుటకు ప్రార్థించుదాం.

3 నాణ్యతలేని మందులను ఉత్పత్తి చేసే సంస్థలు ప్రభుత్వము ద్వారా నిషేధం విధించునట్లు ప్రార్థించుదాం.



4 మన దేశములో గల 3.4 కోట్లమంది జాలరుల రక్షణకొరకును, భద్రతకొరకును ప్రార్థించుదాం.

5 మన దేశములో జాలరుల చేతి ప్రయాసములు ఆశీర్వదించబడునట్లు, జీవనాధారము హెచ్చించబడునట్లు ప్రార్థించుదాం.

6 జాలరుల కుటుంబములలో గల పిల్లలు చ హదువులో హెచ్చించబడునట్లును, మంచి ఉద్యోగవకాశములు లభించునట్లును ప్రార్థించుదాం.



7 మన దేశపు యువకులు మరియు యవ్వనస్థులు రోడ్డు ప్రమాధాలనుంచి కాపాడబడునట్లు ప్రార్థించుదాం.

8 రోడ్డు ప్రమాధాల ద్వారా రక్తం చిందించుటకు పోరాడు సాతాను యొక్క తంత్రములు నశించబడునట్లు ప్రార్థించుదాం.

9 మద్యము సేవించి అతివేగముగా వాహనములను నడిపేవారి యొక్క లైసెన్సు రద్దు చేయునట్లు ప్రభుత్వము చర్యలు తీసుకొనునట్లు ప్రార్థించుదాం.




10 ఇండియాలో గల 65 కోట్ల మహిళల రక్షణకొరకు ప్రార్థించుదాం.

11 సమస్త విధములైన కీడులనుంచి మహిళలు కాపాడబడునట్లు ప్రార్థించుదాం.

12 మహిళల మధ్యలో మహా గొప్ప ఉజ్జీవము కలుగునట్లు ప్రార్థించుదాం.

13 ప్రపంచ స్థాయిలో ఇండియాలో 30% ధనమార్పిడి అంతర్జాలము ద్వారా నిర్వహించుటవలన నేరములు జరుగకుండా ఆటంకపరచబడునట్లు ప్రార్థించుదాం.

14 అంతర్జాలము ద్వారా ప్రజలు మోసపుచ్చే మాఫియాలు కనిపెట్టబడుటక్మును వారు నిర్బంధించబడునట్లును ప్రార్థించుదాం.

15 అంతర్జాలము ద్వారా ప్రజల యొక్క సమాచారము మరియు ధనము దొంగిలించబడుట నిషేదించబడుటకొరకు ప్రార్థించుదాం.







16 భూమి అధిక ఉష్ణోగ్రతవలన కలిగే ప్రభావములనుంచి (తుఫాను, వరద మరియు అడవి మంటలు) ప్రజలు కాపాడబడునట్లు ప్రార్థించుదాం.

17 భూమి అధిక ఉష్ణోగ్రతవలన వాతావరణములో కలిగే దుష్ప్రభావములను గురించి అవగాహన ప్రజల మధ్యలో కలుగునట్లు ప్రార్థించుదాం.

18 ఇండియాలో వాయుకాలుష్యం కలుగకుండునట్లు కాపాడబడునట్లును, ఎక్కువ కాలుష్యం విడుదల చేసే పరిశ్రమలమీద ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొనునట్లును ప్రార్థించుదాం.

19 వాయు కాలుష్యము చేత రోగములు మరియు ప్రాణనష్టములనుంచి ప్రజలు కాపాడబడునట్లు ప్రార్థించుదాం.

20 వాయు కాలుష్యము చేత ప్రభావితమయ్యే వ్యాధిగ్రస్తులు స్వస్థతకొరకు ప్రార్థించుదాం.



21 మనుష్యుల ప్రాణముల విలువను గ్రహించకుండా ఆహార పదార్థములలో కల్తీ చేసే మనుష్యుల యొక్క హృదయము మార్చబడుటకు ప్రార్థించుదాం.

22 ఎక్కువ లాబం, తక్కువ ఖర్చుతో కల్తీ వస్తువులు తయారుచేసేవాళ్లతో  చేరే అధికారులు రాజకీయ నాయకులను దేవుడు ముట్టునట్లు ప్రార్థించుదాం.



23 క్రొత్త విద్యాసంవత్సరములో ప్రవేసించి యున్న కోట్లకొలది విద్యార్థినీ విద్యార్థుల చదువును దేవుడు ఆశీర్వదించునట్లు ప్రార్థించుదాం.

24 అందరు విద్యార్థినీ విద్యార్థులకు మంచి భద్రత, శారీరక స్వస్థత మరియు ఆరోగ్యము కలుగునట్లు ప్రార్థించుదాం.

25 పాఠశాలలో మంచి వాతావరణము కలుగునట్లును, విద్యార్థినీ విద్యార్థులు విపత్తులకు తొలగించి కాపాడబడునట్లు ప్రార్థించుదాం.

26 ఇండియా ఓడరేవులను దేవుడు ఆవహించుటకును కాపాడుటకును ప్రార్థించుదాం.

27 ఓడరేవు మార్గము గుండా తరలించబడే మత్తుపదార్థాలు మరియు ముడిసరుకులు నిషేదించబడునట్లు ప్రార్థించుదాం.


28 ఓడరేవులలో చట్ట వ్యతిరేక నేరములు జరుగకుండా ఆటంకపరచబడునట్లు ప్రభుత్వం తగిన చర్యలను తీసుకొనునట్లు ప్రార్థించుదాం.

29 ఇండియాలో హత్య సంఘటనలు జరుగకుండా ఆటంకపరచబడుటకు ప్రార్థించుదాం.



30 దొంగతనముల సంఘటనలలో పాలుపంచుకున్నవారు మారుమనస్సు పొంది రక్షించబడునట్లు ప్రార్థించుదాం.

31 తమ వస్తువులు, ధనమును కోల్పోయినవారికి అది మరలా లభించునట్లు ప్రార్థించుదాం.




Seeds of Revival

# ఉజ్జీవపు విత్తనములు !

గడచిన నెల ఆటోనిరం జడ్సన్ అనే మిషనరీ బర్మాలో 63 దేవాలయములను స్థాపించి, 163 సేవకులను మరియు పరిచారకులు రూపొందించినది మాత్రము కాదు, 7000కన్నా ఎక్కువ బర్మా ప్రజలను క్రీస్తు వైపు తీసుకొనివచ్చిన ఆయన యొక్క మిషనరీ జీవితమును గురించి చూశాము. ఈ నెల జేమ్స్ చాల్మర్స్ అనే మిషనరీని గురించి చూడబోవుచున్నాము.







జేమ్స్ చాల్మర్స్ స్కాట్‌లాండు ఆర్కిలిలోగల ఆర్డిరీషై గ్రామములో 1841వ సంవత్సరం ఆగస్టు నెల 4వ తేది రాయి శిల్పి గురువుకు ఒకే కుమారునిగా జన్మించారు. జేమ్స్ యొక్క 7వ వయస్సులో తన కుటుంబము ఇంకొక ఊరికి మకాం మార్చబడినది, అక్కడ గల పాఠశాలలో తన యొక్క చదువు కొనసాగించారు. 13వ వయస్సులో సుమారు ఒక సంవత్సరం ప్రాథమిక పాఠశాలకు వెళ్ళారు. తరువాత అయన ఇంకొక ఊరిలో గల లాయరు పాఠశాలలో ఉద్యోగముచేశారు. 18వయస్సులో తన యొక్క ఊరిలో నిర్వహించబడిన ఉజ్జీవపు కూడికలో రక్షించబడి యేసయ్య యొక్క ప్రేమను తెలుసుకొని, తన యొక్క జీవితమును మిషనరీగ అప్పగించుకొన్నారు. తన యొక్క పట్టభద్ర చదువును ముగించి 26 వయసులో లంఢన్ మిషనరీ సంఘములో చేరారు.

అక్టోబరు 17, 1865 నాడు ఆయన జెన్ హేర్రైన్ను వివాహము చేసుకున్నారు, రెండు రోజులకు తరువాత క్రైస్తవ పరిచర్య కొరకు ఉత్తర పసిఫిక్ ద్వీపమైన "రారోటోంగా (Rarotonga) అనే తీవ్ర మిషనరీగా వెళ్ళారు. క్రీస్తుని ఎరుగని "రారోటోంగా" ద్వీపములో జీవించిన ఆదివాసి ప్రజలయొక్క భాషను అతి త్వరలో నేర్చుకొని, ఆ భాషలో క్రీస్తు ప్రేమను వారికి ప్రకటించారు. ద్వీపములో 10 సంవత్సరములు మిషనరీ పరిచర్య చేసుకొని అంధకారములో

ఉండిన ప్రజలను నిజమైన వెలుగైనటువంటి యేసయ్యా వద్ద చేర్చారు. ఇక్కడ ఆయన పలు ఇక్కట్లను, విజయములను చూశారు. తరువాత 1877వ సంవత్సరం తన యొక్క 36వ వయస్సులో ఆస్ట్రేలియాకు పైన దక్షిణ భాగములో ఉండే ద్వీపపు దేశమైన "న్యూ గినీ"కు (New Guinea) తన యొక్క భార్యతో కలిసి వెళ్ళారు జేమ్స్ చార్లెస్. ఆ ద్వీపములలో నివసించిన ప్రజలు మనుష్యుల యొక్క మాంసము తినేవారు. నాగరిక మనుష్యుల ద్వారా అర్థం చేసుకోలేని భయంకరములు మరియు క్షీణతలతో ఆ ద్వీపము నిండియున్నది. ఆపద కలిగిన ఆ ప్రజల మధ్యలో సువార్తను చెప్పేటప్పుడు తన చేతిలో ఎటువంటి ఆయుధములను ఆయన తీసుకొనివెళ్లేవారు కాదు. ఏలయనగా చేతిలో ఆయుధములతో వెళ్లినట్లయితే తెల్లోడు మనల్ని ఎదుర్కొనుటకు వచ్చుచున్నాడు అని అనుకొని పరుగెడతారు. లేదంటే తాకిడి చేస్తారు. ఆపద నిండిన ఆదివాసి ప్రజల మీద కనికరము కలిగిన వానిగా క్రీస్తు ప్రేమను అనేకులకు ప్రకటన చేస్తుండేవారు. 105కన్నా ఎక్కువైన గ్రామ ద్వీపములకు వెళ్ళి క్రీస్తుని ప్రకటించారు. 90 గ్రామ ద్వీపములలో మొదటగా వెళ్ళిన తెల్లోడు ఇతనే. యేసయ్యా యొక్క ప్రేమను తీసుకొని వెళ్ళినవారు కూడ ఇతనే.

ఒకరోజు "కొరిపారి" అనే ద్వీపమునకు పడవలో చేరుకొనియుండిన జేమ్స్ చాల్మర్స్ ను ఆ ద్వీపము యొక్క ఆదివాసి ప్రజలు చుట్టుకున్నప్పుడు, పడవను వదిలి ఆయన దిగకుండా రేపటికి వస్తున్నట్లుగా చెప్పి తన యొక్క ప్రాంతమునకు వచ్చారు. తరువాత రోజు 1901వ సంవత్సరం ఏప్రిల్ 8వ తేదీ ఈస్టర్ ఆదివారం ఆరాధనలు ముగించివేసి, క్రీస్తుయొక్క పునరుత్థానుడైన సువార్తను ప్రకటించుటకు ఆపద నిండిన "కోపోరీ" ద్వీపమునకు మరలా ఒలీవర్ టాంకిన్స్ (Oliver Tomkins) అనే మిషనరీతో వెళ్ళారు.

వీరి రాకతో చాలా సంతోషించిన ఆ ద్వీపపు ఆదివాసి ప్రజలు ఇద్దరిని సంతోషముగా ఆహ్వానించి, "దూబు" (Dubu) అని పిలువబడే కెలిక్కై గుడిసెకు పిలుచుకొని వెళ్ళారు. ఆ ప్రణాళికలో మనుష్యులను మరణించే వరకు జగడమాడించి, తరువాత వారిని బలిగా చేసి ఆహారముగా తింటారు. దీనిని తెలియని జేమ్స్ చార్లెస్, ఒలీవర్ టాంకిన్స్ క్రీస్తు ప్రేమను వారికి ప్రకటించే విధంగా "దూబు" అనే గుడిసెకు వెళ్ళారు. మరణించిన రోజైన విక్ గ్రహంగల్ చుట్టూ అనేక మనుష్యుల పుఱ్ఱెలు వేయ్యబడియున్నది. ఇద్దరు దానిని చూస్తున్నప్పుడే, ఎటువంటి హెచ్చరిక లేకుండా ఆ ఆదివాసి ప్రజలు వారిని తాకిడి చేసేందుకు ప్రారంభించారు. కొంతసమయములో వారి శరీరములు ముక్కలు ముక్కలుగా నరకబడి, దగ్గరలో ఉడుకుతున్న కూరలో వేయబడినది. జేమ్స్ చాల్మర్స్, ఒలీవర్ టాంకిన్స్, యేసు సజీవుడైన ఆ రోజున, యేసయ్యాను ప్రకటిస్తూనే ఆ ఆదివాసి ప్రజలకు ఆహారముగా మారారు. జేమ్స్ చాల్మర్స్ మరియు ఒలీవర్ టాంకిన్స్ యొక్క శరీరములు విత్తనముగాను, ఆ ప్రజలకు ఆహారముగాను మారినదానిని తెలుసుకొని అనేక మిషనరీలు "నీయు గినీ" ద్వీపము వైపు వెళ్ళి యేసయ్యా యొక్క ప్రేమను ప్రకటించారు. అనేక మంది ప్రజలు క్రీస్తును తమ స్వంత రక్షకునిగా అంగీకరించారు.

దాని ఫలితమే 7 కోట్లకన్నా ఎక్కువైన ప్రజలు జీవించే ఆ ద్వీపములో, నేడు 96% మంది క్రైస్తవులుగా మార్చబడియున్నారు. "గోధుమగింజ భూమిలో పడి చావకుండిన యెడల అది ఒంటిగానే యుండును; అది చచ్చిన యెడల విస్తారముగా ఫలించును" (యోహాను 12:24) అనే ఈ ఉపమానమును చాలా సులభముగా చాలా లోతుగా నిజాన్ని తెలియజెప్పే ఉపమానము. జేమ్స్ చాల్మర్స్ వారి యొక్క అప్పగింత ఫలితముగా, అనేక మంది ప్రజలు క్రీస్తుని తమ స్వంత రక్షకునిగా అంగీకరించి 7 కోట్లకన్నా ఎక్కువమంది జీవించే ఆ ద్వీపములో, నేడు 96% ప్రజలు క్రైస్తవులుగా మారి ఆ స్థలము పెద్ద మార్పును చెందియున్నది.

**ప్రియమైన యవ్వనస్థులారా నేడు మీకొరకు ద్వీపములు, పట్టణములు, గ్రామములు, ఎదురుచూస్తున్నవి, మీరు మిమ్మల్ని ఆయన చేతిలో ఆయన చిత్తమునకు అప్పగించుకొనునప్పుడు మీ ద్వారా ప్రభువు గొప్ప విషయములను చేసి ముగించును...!**





# నేను ఒక ప్రార్థన వీరుడిని

నా ప్రియమైన తమ్ముడు చెల్లెలు, సెలవులు ముగించి పాఠశాలకు వెళ్ళుటకు ప్రారంభించారా, ఈ క్రొత్త విద్యాసంవత్సరములో ప్రవేసించిన విద్యార్థులకు నా యొక్క ప్రియమైన శుభాకాంక్షలు! ప్రతినెల నేను ఒక ప్రార్థన వీరుడిని అనే శీర్షికలో పలురకాలైన ప్రార్థనలను గురించి చూచుచున్నాము. గడచిన నెల బ్రతిమలాడి మాట్లాడే ప్రార్థనను గురించి చూశాము. ఆ వరుసలో ఈ నెల ఎవరెవరు ఉపవసించి ప్రార్థించారు? ఎందుకొరకు ప్రార్థించారు? అనే దానిని గురించి చూడబోవుచున్నాము.

## ఉపవాస ప్రార్థన

ఉపవాస ప్రార్థన అంటేనే, మనము ఆహారమును త్యాగము చేసి ప్రార్థించే ప్రార్థన. ఉపవాసం అనేది మనము దేవునికి ముందుగా మనల్ని తగ్గించుకొనుటకు సూచన. యోవేలు 2:12-16 వాక్యములలో చెప్పబడియున్నట్లు ఉపవాసముతోను, ఏడ్పుతోను, విలపముతోను పూర్ణ హృదయముతోను మనము దేవుని వద్ద తిరుగవలెను.

లేఖనములో 40 రోజులు ఉపవాసము, 21 రోజుల ఉపవాసము, 3 రోజుల ఉపవాసము అని అనేక ఉపవాసములను గురించి మనము చూచుచున్నాము. పరిశుద్ధ లేఖనములో పలురకలైన మనుష్యులు ప్రతికూల పరిస్థితిలో ఉపవసించి ప్రార్థించినట్లుగా మనము చదువుచున్నాము. ప్రతియొక్కరి ప్రార్థన ప్రత్యేకతకలిగినది.



## ఎస్తేరు ఎందుకు, దేనికొరకు ప్రార్థించెను?

ఎస్తేరు ఒక యూదురాలు. ఆమె సూసనునుంచి యెరూషలేమునకు వచ్చి అహష్వేరేషు రాజు యొక్క అంతఃపురములో రాణిగా ఎంపికచేయబడినది.

హామను సమస్త అధికారులకును నాయకునిగా ఉండినందువలన తనకు అందరు వందనము చెయ్యాలి అని అతని హృదయములో గర్వము కలిగియుండెను. మొర్దెకై అతనిని మ్రొక్కనందువలన హత్య చేయుటకు నిర్ణయించెను. ఆయన ఒక యూదుడు అని తెలిసి కూడ, దేశములో గల సమస్త యూదులందరిని హత్య చేయుటకు పన్నాగం పన్నాడు. అతను అహష్వేరేషు రాజువద్ద, యూదులను గురించి తప్పుడు సమాచారము వారిని నిర్మూలించవలెను అని ఒక చట్టమును రూపొందించుటకు ప్రేరేపించెను. రాజు కూడ హామానుకు అధికారమిచ్చారు. అందువలన హామాను, యూదులు అందరిని ఆదారు నెల 13వ తేదీన చంపివేయవలెనని ప్రజలకు ఒక చట్టమును జారీచేశాడు.

ఎస్తేరుకు ఈ చట్టమును గురించి తెలియదు. అందువలన, ఎస్తేరు బాబాయి అయినటువంటి మొర్దెకై 'నీవు వెళ్ళి రాజు వద్ద మాట్లాడు' అనెను. 'రాజు పిలువకుండా అతనికి ముందుగా ఎవరైన వెళ్ళినట్లయితే, మరణమే సంభవించును అని బాగా ఎరిగియుండికూడా, తన యొక్క ప్రజలు కాపాడబడవలెనంటే. నేను రాజు ముందుకు వెళ్ళితీరవలెను అని తెగించి వెళ్ళుటకు నిర్ణయించుకొనెను. ఈ ఇక్కట్టైన పరిస్థితిలో, 'నా నిమిత్తము ఉపవాసముండి మూడు దినములు అన్న పానములు చేయకుండుడి; నేనును నా పని కత్తెలును కూడ ఉపవాసముందుము' (ఎస్తేరు 4:16) అని మొర్దెకై వద్ద చెప్పి పంపెను. యూదులకు వ్యతిరేకముగా ఎటువంటి ఆపదలను ఎదిరించి ఆమె మరియు ఆమె పనికత్తెలు ఉపవసించి ప్రార్థించారు.

ఈ ప్రార్థన బలముతో రాజును చూచుటకు వెళ్ళిన ఎస్తేరుకు రాజు యొక్క కన్నులలో దయ కలిగినది, యూదులకు సహాయము లభించినది. యూదులకు వ్యతిరేకముగా పన్నాగం పన్నిన హామాన్, తాను చేసిన ఉరికొయ్యచేతనే ఉరివేయబడినాడు. నిజమైన విరిగిన హృదయముతో ఎస్తేరు యూదులు చేసిన ఉపవాసమును ప్రభువు లక్ష్యముంచెను (ఎస్తేరు 4:13-16).

**ఇలా లేఖనములో అనేకులు ఉపవసించి ప్రార్థించియున్నారు వారిలో కొందరి గురించి చూద్దాం...**

## 40 రోజుల ఉపవసించినవారు:



**మోషే:** సినాయ్ కొండ మీద 10 పలకలను పొందుకొనిన 40 రోజులుగా రాత్రి పగలు ఉపవాసం ఉన్నారు (ఉప.9). ఆజ్ఞలను పొందుకొని క్రిందికి వచ్చేటప్పుడు ఇశ్రాయేలీయులు బంగారు దూడను చేసి సాగిలపడినందువలన కోపగించుకొనిన 10 ఆజ్ఞలను పొందుకొనుటకును 2వ సారి 40 రోజులు ఉపవసించారు.

**యేసు:** తనయొక్క 3 ½ సంవత్సరముల పరిచర్య పనిని ప్రారంభించుటకు ముందు అరణ్యములో 40 రోజులు ఉపవాసం ఉన్నారు. 40 రోజులు ఉపవాసమునకు తరువాత



సాతాను ద్వారా ఎత్తైన కొండకు తీసుకొని వెళ్ళునప్పుడు సాతానును జయించారు (మత్తయి 4:2, 8).

## 3 రోజులు ఉపవసించారు:

**ఎజ్రా:** బబులోను నుంచి యెరూషలేముకు వెళ్ళే ప్రయాణపు భద్రతకొరకు 3 రోజులు ఉపవసించి ప్రార్థించారు (ఎజ్రా 8:15-21).

**యోనా:** మత్స్యపు కడుపులో ఉండినప్పుడు, 3 రోజులు ఉపవసించు ప్రార్థించారు (యోనా 1:17).

**పౌలు:** తన జీవితములో దేవుని చిత్తమును 3 రోజులు ఉపవసించి ప్రార్థించారు (అపో.9:9).

**యెహోషాపాతు:** శత్రువుల యొక్క ఆక్రమాలను చూసినప్పుడు, ప్రభువును వెదకుటకు నిశ్చయించుకొని, యూదయయందంతట ఉపవాసమును ప్రకటించాడు. అందరు ఏకమనస్సుతో ప్రార్థించినప్పుడు దేశమును ముట్టడివేసియున్న శత్రువులు ఒకరికిఒకరు వ్యతిరేకముగా లేచి తమలో చంపుకొని పడ్డారు (2 నాలా. 20:22).

**దానియేలు:** యూదా ప్రజల యొక్క జీవితములో దేవుని యొక్క ప్రణాళికను తెలుసుకొన్న తరువాత తన యొక్క ప్రజలకొరకు ప్రార్థించుటకు నిర్ణయించుకుంటాడు (దానియేలు.9:3-21).

**నెహెమ్యా:** యెరూషలేము ప్రాకారము కొట్టివేయబడుటయు, గుమ్మము కాల్చబడుటయు నెహెమ్య ఎరిగినవెంటనే, కూర్చొని ఏడ్చి, దుఃఖపడి, ఉపవసించి, పరలోకపు దేవునిని చూచి బ్రతిమలాడాడు (నెహెమ్యా 1:4).

**పరిశుద్ధగ్రంథములో ఉపవాస ప్రార్థన అనునది దేవునిని దరిచేరే ఒక శక్తివంతమైన ఆయుధముగా ఉన్నది. ఎస్తేరు, మోషే, యేసు, పౌలు అని పలువురు ఉపవాస ప్రార్థన ద్వారా దేవుని యొక్క దయను పొందుకొన్నారు. వారు ఎదుర్కొనిన ప్రతి పరిస్థితులలోను, ఉపవాస ప్రార్థన వారికి విజయ మార్గముగా ఉన్నది. ఈ రోజులలో మనము ఎదుర్కొనే ఆందోళనలు, పోరాటములు, అంతము లేని సందేహములు, శోధనలు వీటన్నిటిని జయించే శక్తి. ఉపవాస ప్రార్థన కలదు, కదిలించలేని పర్వతములను, అరికట్టలేని పాప పు కట్లను, సాధించుటకే వీలుపడని కార్యములను సాధించిచూపే శక్తి ఉపవాస ప్రార్థనకు కలదు. ఉపవసించి ప్రార్థించండి! ఆటంకపరచబడిన కార్యములను జయించుచూపెదరు!**


# కలలు గొప్పవైతే, శిఖరములు స్వంతమగును!



ప్రియమైన యవ్వన సాధకులకు, నా యొక్క ప్రియమైన శుభములు! మనము ప్రతినెల చూస్తున్న సమస్త సాధకులును తమ యొక్క లక్ష్యమును పొందుకొనవలెను కల మాత్రం కంటూనే 'నేను సాధించుటకు సాధ్యపడుతుంది' అని చెప్పుకొని జయించిన వారు మాత్రము కాదు. బదులుగా తమ యొక్క కలను నెరవేర్చుకొనుటకు రాత్రి పగలు చూడకుండా శ్రమించిన ఫలితముగా నేడు ప్రపంచం చూసి ఆశ్చర్యపడే సాధకులుగా ఉన్నారు. దీనివలెనె కల + శ్రమ + పట్టువదలని శ్రమచేత విజయమును చూసిన సాధకురాలి యొక్క జీవితము మీ ముందు...




తమిళనాడులో గల విరుదునగరుకు చెందిన ముత్తమిళ్ సెల్వి. తన యొక్క కళాశాల చదువును ముగించి జపాన్ భాషను నేర్చుకొన్నారు. తరువాత ఒక corporate సంస్థలో భాషా తర్జుమదారురాలిగా పని చేశారు. జీవితము సంతోషముగాను ప్రశాంతముగా ఉండినది. ముత్తమిళ్ సెల్వి కరోనా కాలములో తాను చేస్తుండిన ఉద్యోగమును వదిలి వేశారు.



ఈ ప్రపంచములో ఏదైనా సాధించవలెను అనే ఉద్దేశము బలమైనప్పుడు. ఎవరెస్ట్ ఎక్కి సాధన చెయ్యాలి అనే తలంపు కలిగినది. ఈ ఉద్దేశము వెంటనే రాలేదు, చిన్నవయస్సునుంచే ముత్తమిళ్ సెల్వికు పర్వతారోహణం ఇష్టం.

తన ఉద్దేశమును విజయముకావించుటకు వెనువెంటనే ప్రయత్నములో పాల్గొనుటకు ప్రారంభించారు. 2021లో శ్రీపెరంబదూర్ పర్వతములో కళ్ళను కట్టుకొని 155 అడుగుల ఎత్తును 58 సెకండ్లలో దిగి ప్రపంచ చరిత్రను సృష్టించారు. తరువాత హిమాచల్ కులుమనాలిలో గల ఒక పర్వతమునుంచి 165 అడుగుల ఎత్తును 55 సెంకడ్లలో కళ్ళుకట్టుకొని దిగి చరిత్రను సృష్టించారు. తన యొక్క కలయైన ఎవరెస్టును ఎక్కుటకు సరైన శిక్షణలో పాలుపంచుకొనుటకు ప్రారంభించారు.

నేను ఎవరెస్ట్ శిఖరమును అధిరోహించుటకు సాధ్యపడలేదు అని వెనుతిరిగినట్లయితే, 'అందుకే చెప్పాము, అమ్మాయిలకు అవసరమా' అని చులకనగా మాట్లాడియుండేవారు. ఈ మాటను మనము అనిపించుకొనకూడదు అని కఠోరముగా శ్రమించారు. దీనిని విన్న అనేకులు వ్యతిరేకముగా చెప్పారు. కాని వాటినన్నిటిని ఒక విషయంగా లెక్కచెయ్యకుండ, ప్రాణాన్నికి భయపడితే సాధించలేము అని తలంచి, 2023 మే 24లో ఎవరెస్ట్ పర్వతముపైన, అదే సంవత్సరము జూలై 21లో ఐరోపా ఖండములో మౌంట్ ఎస్బ్రుల్ (5642 మీ) పర్వతమును అధిరోహించారు. తరువాత వరుసగా ఆరు ఖండములలో గల ఆరు పెద్ద పర్వతములను అధిరోహించి చరిత్రను సృష్టించారు.



దీనిని చదివే యవ్వనస్థులారా! మనము తీసుకునే ప్రయత్నమును ప్రారంభములో అనేకులు వ్యతిరేకిస్తారు. కాని విజయమును పొందినవెంటనే "నీవు సాధించగలవు అని నాకు అప్పుడే తెలుసును" అని చెప్తారు. ప్రపంచము పలు రకాలుగా మాట్లాడుతుంది. కాని మీరు లక్ష్యములో దృష్టిమరల్చకుండా ఉండినట్లయితే ప్రపంచం మీ వెనకాలే...!



# మరలా చిగురించిన అంజూరప్పు చెట్టు

యేసు క్రీస్తు నామములో స్నేహితులకు ప్రియమైన శుభాకాంక్షలు. “మరలా చిగురించిన అంజూరపుచెట్టు” అనే ఈ చరిత్ర ద్వారా మిమ్మల్ని కలుసుకొనుటలో సంతోషం.

ఈ నెలలో మరలా రూపొందించబడిన ఇశ్రాయేలు దేశమును గురించి చూడబోవుచున్నాము. అనగా మరలా చిగురించిన అంజూరపు చెట్టు అనేదానిని గురించి స్పష్టంగా చూద్దాం.

ప్రపంచమంతటా చెదరిపోయిన యూదులు అనగా ఇశ్రాయేలీయులు పలు దేశములలో వలసదారులుగా జీవించారు. వారు సొంత దేశమునకు వెళ్లవలెను అనే వైరాక్యముతో జీవించారు. వీరు జీవించిన దేశములయందంతట యూదులు అనగా ఇశ్రాయేలీయులు మిక్కిలి శ్రమపడి ఇబ్బందిపడి నశించబడ్డారు. అయినను వారియొక్క హృదయము తలంపంతా ‘మరలా మా దేశములో మేము నివసించవలెను’ అనేదే. ఇందుకొరకు బాగా శ్రమించారు.

ఇదిగో, నా ప్రజలరా, నేను మీ సమాధులను తెరచి, మిమ్మల్ని మీ సమాధినుంచి బయటపడుటకును, ఉద్భవించుటకును, మిమ్మల్ని ఇశ్రాయేలు దేశమునకు రప్పించెదను. నా ప్రజలారా, నేను మీ సమాధులను తెరచి, మిమ్మల్ని మీ సమాధినుంచి బయటికి రప్పించెదను, నేను ప్రభువు అని తెలుసుకొనెదరు. నా ఆత్మను మీలో ఉంచెదను. మీరు



సజీవులగుదురు, నేను మిమ్మల్ని మీ దేశములో ఉంచెదను.


అప్పుడు నేను దేవుడు అని తెలుసుకునెదరు (యెహెజ్కేలు 37:12-14) ప్రపంచమంతటా చెదరివేయబడిన ఇశ్రాయేలీయులు స్వంత దేశమునకు వచ్చెదరు అనేది ప్రభువు యొక్క వాగ్దానము.

ఈ పరిస్థితిలో 1897వ సంవత్సరములో సీయోనిస్ట్ అనే సంస్థ ఇశ్రాయేలీయుల ద్వారా ప్రారంభించబడినది. ఈ సంస్థ యొక్క ఉద్దేశము చెదరివేయబడిన ఇశ్రాయేలీయులను ఒకటిగా చేర్చి. అనగా స్వంత దేశమునకు తీసుకొని వచ్చుట. దీని ఫలితంగా 1901వ సంవత్సరములో యూదుల జాతీయ ఖజానా (Jewish National fund) అనే సంస్థ నిర్మించబడినది. ఈ సంస్థ



ద్వారా ప్రపంచం మొత్తములో వ్యాపించియున్న యూదులవద్దనుంచి నిధులు నిధులు తరలించబడి యూదులకొరకు స్థలం కొనబడినది 1909వ సంవత్సరం ఇశ్రాయేలు దేశములో గల టెల్ అవివ్ పట్టణములో మరలా మొదటి యూదుని పట్టణం రూపొందింది. ఈ కాలక్రమంలో ప్రపంచమంతటా సుమారు ఒక కోటి 70 లక్షలమంది జీవించారు. ఇశ్రాయేలీయుల సంఖ్య బాగా అభివృద్ధిచెందుచుండేది. రెండవ ప్రపంచ యుద్ధ కాలక్రమములో సుమారు 60 లక్షల యూదులు జర్మనీ నాయకుడు హిట్లరు చేత చంపబడ్డారు. ఇటువంటి పలు ఇక్కట్లను ఉపద్రవములను ప్రపంచమంతటా వలసదారులుగా జీవించిన యూదులు అనగా ఇశ్రాయేలీయులు ఎదుర్కొన్నారు.

అటువంటి సమయములో 1914వ సంవత్సరం జర్మనీకి ఇంగ్లాండుకు యుద్ధం ప్రారంభమయి అది ప్రపంచ యుద్ధముగా మారినది. ఇందువలన ఐరోపా దేశములనుంచి ఇంగ్లాండుకు ఎటువంటి సామగ్రి దిగుమతి చెయ్యబడలేదు. బ్రిటీషు సైన్యము యొక్క నౌకలలో గల బీరంగులకు అజిటేన్ అనే మందుపాత్ర ఐరోపా దేశములలో గల వృక్షములనుంచి తయారుచెయ్యబడింది. అజిట్టేన్ లేని కారణముచేత బ్రిటీష్ పతనమయ్యే పరిస్థితి కలిగింది.



ఆ సమయములో డాక్టర్ కయ్యం వైస్మోన్ zz అనే యూద శాస్త్రవేత ఇంగ్లాండులో గల మాంచెస్టర్ నగరములో ప్రొఫెసరుగా ఉద్యోగముచేయుచుండేవారు. ఈ సమయములో అజిట్టేన్ అనే మందుసామగ్రిని జొన్న (Corn) నుంచి తయారుచెయ్యవచ్చునని పరిశోధించి కనుగొన్నారు. బ్రిటీష్ రక్షణశాఖ మంత్రి యూద శాస్త్రవేత్త దగ్గర అజిటేన్ మందు పెద్ద మొత్తములో తయారు చేసి ఇవ్వగలరా అని అడుగగా ఆయన కూడా జొన్నలనుంచి ఆ మందును పెద్దమొత్తములో తయారుచేసి ఇచ్చారు. దీనినిమిత్తము బ్రిటీషువారు యుద్ధములో జయించారు.

అప్పుడు ఇంగ్లాండు యొక్క ప్రధాన మంత్రి ఉండిన లాయ్ప్డ్ జార్జ్ విదేశంగ మంత్రిగా ఉండిన జేమ్స్ పాల్ పోర్ట్ గారు మనము జయించుటకు కారణముగా ఉండిన యూద శాస్త్రవేత్తకు పెద్ద బహుమతినివ్వాలి అని ఆలోచించారు. కాని యూద శాస్త్రవేత బహుమతి తీసుకొనుటకు నిరాకరించి ఒక కోరికను వారివద్ద అడిగారు. "ప్రపంచం మొత్తం వలసలతో జీవించుచున్న మా జాతి ప్రజలైన యూదులు పాలస్తీనా దేశములో (ఆ రోజులలో ప్రపంచ చిత్రపటంలో లేని ఇశ్రాయేలు దేశములో) నివసించుటకు అనుమతి కావలెను" అని అడిగారు.




ఆయన అడిగినట్లుగానే మాంత్రిత్వశాఖ తీర్మాణముచొప్పున విదేశాంగ చర్యలవలన జేమ్స్ పాల్ పోర్ట్ గారు "యూదులు ఏ దేశములో ఉండినను అక్కడనుంచి పాలస్తీనా దేశములో వచ్చి బస చేయుటకును, స్వంత ఇంటిని నిర్మించుకొనుటకును, నివసించుటకును జీవనాధారములను ఏర్పాటుచేసుకొనుటకును బ్రిటన్‌కు వచ్చుటకు ఎటువంటి ఆటంకము లేదు అని 9/12/1917లో ఒక ప్రకటన జారీచేశారు. ఈ కాలక్రమములో పాలస్తీనా దేశం బ్రిటీష్ పాలన క్రింద ఉండినది అనేది గుర్తించదగినది.

దీనికి తరువాత 1918కి 1948కి మధ్యలో పాలస్తీన దేశమునకు వెళ్ళిన యూదుల సంఖ్య 5,65,000గా హెచ్చించబడినది. రెండవ ప్రపంచ యుద్ధమునకు తరువాత బ్రిటిష్ ప్రభుత్వం, పాలస్తీనాకి వెళ్ళిన యూధ ప్రజలను 1920లో తమకొరకు ఒక ప్రభుత్వమును ఏర్పాటు చేసుకొనుటకు అనుమతినిచ్చింది. 1947-లో



THE PALESTINE POST

CARL MARX

STATE OF ISRAEL IS BORN

The first independent Jewish State in 19 centuries was born in Tel Aviv as the British Mandate over Palestine came to an end at midnight on Friday, and it was immediately subjected to the test of fire. As "Medinat Yisrael" (State of Israel) was proclaimed, the battle for Jerusalem raged, with most of the city falling to the Jews. At the same time, President Truman announced that the United States would accord recognition to the new State. A few hours later, Palestine was invaded by Moslem armies from the south, east and north, and Tel Aviv was raided from the air. On Friday the United Nations Special Assembly adjourned after adopting a resolution to appoint a mediator but without taking any action on the Partition Resolution of November 29.

Yesterday the battle for the Jerusalem-Tel Aviv road was still under way, and two Arab villages were taken. In the north, Acre town was captured, and the Jewish Army consolidated its positions in Western Galilee.

Most Crowded Hours in Palestine's History

JEWS TAKE OVER SECURITY ZONES

Egyptian Air Force Spitfires Bomb Tel Aviv; One Shot Down

U.S. RECOGNIZES JEWISH STATE

Proclamation by Head Of Government

2 Columns Cross Southern Border

Etzion Settlers Taken P.O.W.

Special Assembly Adjourns

పాలస్తీనీయులకును యూదులకును పాలస్తీన దేశమును పంచి ఇచ్చుట అని నిర్ణయించబడినది. 1948 మే 14వ తేది బ్రిటీష్ సైన్యము పాలస్తీన దేశమునుంచి బయటికివచ్చేశారు. ఇశ్రాయేలు స్వతంత్ర దేశముగా ప్రకటించబడినది.

ఆ కాలమున మీరు చూచుచుండగా నేను మిమ్మును చెరలో నుండి రప్పించి, మిమ్మును సమకూర్చిన తరువాత మిమ్మును నడిపింతును; నిజముగా భూమిమీదనున్న జనులందరి దృష్టికి నేను మీకు ఖ్యాతిని మంచి పేరును తెప్పింతును; ఇదే యెహోవా వాక్కు (జెఫన్యా 3:20) అని ప్రభువు అనుగ్రహించిన వాగ్దానముచొప్పున, 1948వ స్పంవత్సరము మే నెల 14-వ తేదీన, సుమారు 1900 సంవత్సరములు ప్రపంచపటములో లేని ఒక దేశము మరలా రూపొందింది. యూదులు ఈ రోజుని తమ యొక్క స్వతంత్ర దినముగా పండగచేసుకున్నారు.

**అంజూరపు చెట్టును చూచి ఒక ఉపమానము నేర్చుకొనుడి. అంజూరపు కొమ్మ లేతదై చిగిరించునప్పుడు వసంత కాలము యింక సమీపముగా ఉన్నదని మీకు తెలియును.** (మత్తయి 24:32).

## అంజూరపు చెట్టు – ఇశ్రాయేలు దేశమును సూచించుచున్నది కొమ్మ – రాజును సూచించుచున్నది

అంజూరపు చెట్టు చిగురించింది ఇశ్రాయేలు దేశము మరలా రూపొందించబదినది. కొమ్మ అయిన ఇశ్రాయేలు రాజు నియమించబడబోవుచున్నారు (మొదటి ప్రధానమంత్రి డేవిడ్ బెన్ కురిన్). ఎప్పుడైతే ఇశ్రాయేలు దేశము రూపొందించబడుచున్నదో అప్పుడే నేను గుమ్మము నొద్దకు వచ్చేశాను అని మన రక్షకుడు యేసు చెప్పిన సూచనలు నెరవేరినది. ఈ సంఘటనలను వాక్యములను పోల్చిచూసినప్పుడు యేసయ్య యొక్క రాకడ అతి సమీపము.

కీ.శ.70వ శతాబ్దములో యెరూషలేము దేవాలయము యెరూషలేము పట్టణము అగ్నికి ఆహుతిఅయింది. ఇశ్రాయేలు దేశము నిర్మించబడింది. కాని యెరూషలెము పట్టణము ఇశ్రాయేలుకు స్వంతముకాలేదు. ఈ పరిస్థితిలో 1967వ సంవత్సరము ఇశ్రాయేలు యెరూషలేమును హస్తగతం చేసుకొనింది.

కాని యెరూషలెము దేవాలయము మార్చబడలేదు. కాని లేఖనము చెప్పుచున్నది. యెరూషలేమువారు ఇంకను తమ స్వస్థలమగు యెరూషలేములో నివసించుదురు. (జెకర్యా 12:6).

ఈ వాక్యము చొప్పున యెరూషలేము ఇశ్రాయేలు యొక్క రాజధానిగా మార్చబడవలెను కాని మార్చబడకుండా ఉండినది. 2018వ సంవత్సరము అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వారిచేత యెరూషలేము మరలా ఇశ్రాయేలు



రాజధానిగా ప్రకటించబడినది. ఇశ్రాయేలు దేశము స్వతంత్రము పొందుకొని 70 సంవత్సరములకు తరువాట యెరూషలేము తన స్వస్థలమందు హెచ్చించబడినది.

**ప్రియమైన స్నేహితుల్లారా ప్రభువు యొక్క వాక్యము ఎంత స్పష్టముగా నెరవేరుచున్నది అనేదానికి ప్రభువు యొక్క దేశము అనగా ఇశ్రాయేలు దేశము అనగా మరలా చిగురించిన అంజూరపు చెట్టు మనకు సూచనగా ఇవ్వబడినది. గుమ్మము నొద్దకు వచ్చిన యేసయ్యను ఆహ్వానించుటకు సిద్ధపడెదమా; ఇతరులను సిద్ధపరచెదము.**

**మారనాథ యేసు వచ్చుచున్నారు.**



### యెరూషలేము పట్టణము

- 2 సార్లు నాశనంచేయబడి నేలకొరిగినది.
- 23 సార్లు ముట్టడివేయబడినది.
- 52 సార్లు తాకిడికి గురయినది.
- 44 సార్లు హస్తగతమయినది.



# పితరుల దినోత్సవం

## జూన్ 15

పసిపిల్లల అభివృద్ధిలోను, భద్రతలో తండ్రుల యొక్క పాత్ర మిక్కిలి ముఖ్యమైనదిగా ఉన్నది. మన జీవితములో తండ్రి యొక్క పాత్ర మిక్కిలి ముఖ్యమానదు అనేదాంట్లో ఎటువంటి సందేహము లేదు.

## తండ్రికి చెయ్యావలసినవి

- తన పిల్లలు మరియు కుటుంబము యొక్క సంతోషము కొరకు తన జీవితకాలమంతా త్యాగంచేసే తండ్రికి, తల్లికి సమానమైన ప్రేమను ఘనతకు ఇవ్వవలెను.
- కొందరు తల్లిని బాగా ప్రేమిస్తారు; కాని తండ్రిని ప్రేమించడాన్నికి తప్పిపోతారు. తన దుఃఖమును, వేదనను బయట చూపించకుండా తన భాధ్యతలనంతా చేసేవాడే తండ్రి. తల్లికి జన్మించిన మనము మనస్సుకు అతి సమీపమైనవారు అంటే అది మన తండ్రిమాత్రమే.
- తండ్రి ప్రేమ తల్లిలా కాకుంటే కూడా, తండ్రి మాత్రమే మనల్ని లోపలినుంచి బలపరచుచున్నారు. కాబట్టి అతనిని మహిమపరచవలెను.
- ఎల్లప్పుడు దుఃఖమును తనలోనే ఉంచుకొని మనకు సంతోషమును ఇచ్చేవారు తండ్రి. పిల్లలు తమ తండ్రిని మాత్రమే వెంబడిస్తారు. కాబట్టి తండ్రి పిల్లలకు ముందు ఔదార్యముగా ఉండవలెను.

## అలా లేఖనములో ఔదార్యముగా ఉండిన తండ్రి ఎవరు?

ఆసా తన పితరుడైన దావీదువలె యెహోవా దృష్టికి యథార్థముగా నడుచుకొని (1 రాజులు. 15:11) అని చెప్పుచున్నది. తన కుటుంబమునకు ఒక మంచి మాదిరిని నిర్మించి తన పిల్లలు, కుటుంబములను సమీపముగా తీసుకొని వచ్చుట తండ్రి యొక్క బాధ్యత. ఈ విధంగానే దావీదు తన కుమారుడైన, ఆసాకి ముందు మాదిరిగా నడుచుకున్నాడు. ఆసా 41 సంవత్సరములు యెరూషలేములో దేశమును పరిపాలించాడు. అతని యొక్క తల్లి మయకా అసహ్యకరమైన విగ్రహమును రూపొందించి సాగిలపడుచుండెను. విగ్రహ తోట కలిగియుండెను అని కూడ ఈ అధ్యాయములో చదువుచున్నాము. ఆసా వాటినన్నిటిని నాశనంచేసి మయకాను రాజ్యబారమునుంచి తొలగించాడు అని చూచుచున్నాము. అతని యొక్క 41 రాజ్యపాలనలో అతని యొక్క మాటలు అతని యొక్క జీవితమును ప్రతిబింబించుచున్నవి, కాని అతని యొక్క మాటతీరు అతని జీవించిన జీవితము ప్రతిబింబించింది. అతడు దేవుని కొరకు జీవించుటలో దృఢముగా ఉండెను అతని యొక్క మాటలకన్నా, జీవితము భారీ శబ్దముతో మాట్లాడినది, రాజైన ఆసా యొక్క హృదయము, అతని యొక్క తండ్రియైన దావీదు యొక్క హృదయము వలే దేవునికి దృష్టికి యథార్థముగా ఉండినది అని మనకు అర్థమగుచున్నది.

**పితృదినోత్సవ శుభాకాంక్షలు!!**